## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:02 | బుధవారం సెప్టెంబర్ 16,2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## యూపీఐ చెల్లింపులకు ఛార్జీలు.. ట్రంప్‌ను బుజ్జగించేందుకేనా?:



- యూపీఐ ఛార్జీలపై కాంగ్రెస్ ఆగ్రహం.
- ట్రంప్‌ను బుజ్జగించేందుకేనా? అని ప్రశ్న.
- రూ.2,000 దాటిన చెల్లింపులపై ఫీజులకు మార్గం.
- అమెరికా కంపెనీల ఒత్తిడికి కేంద్రం తలొగ్గుతోందని ఆరోపణ.
- సామాన్యులపై అదనపు భారం వద్దని డిమాండ్.

మిగతాది 2లో

## జెన్ జీ, జెన్ ఆల్ఫా చెప్పేది వినేందుకు మేం సిద్ధమే: నిర్మలా సీతారామన్

### జెన్ జీ, జెన్ ఆల్ఫా నాయకత్వంలోకి రావాలి.



- యువత ఆశయాలను వినేందుకు దేశం సిద్ధమని నిర్మలమ్మ.
- దేశం కోసం ఏం చేశామో ఆలోచించుకోవాలని సూచన.
- దేశ ప్రయోజనాల్లో ఎప్పుడూ రాజీ పడొద్దని పిలుపు.
- ప్రపంచ ఘర్షణల మధ్య భారత్ 7.8% వృద్ధి నమోదు.
- సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని యువతకు సూచన.

మిగతాది 2లో



మిగతాది 2లో

## ఆ కుటుంబంలో ఐదుగురు తోబుట్టువులకు.. నీట్‌లో సీట్లు

- చదువుకోవాలనే తపన, సాధించాలనే సంకల్పం ఉండాలే గానీ.. ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని నిరూపించారీ తోబుట్టువులు.

## అగాఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం: సీఎం రేవంత్‌రెడ్డి

### ప్రిన్స్ రహీమ్ అగాఖాన్-ఎతో సీఎం భేటీ.



- గ్లోబల్ సమిట్‌కు రావాలని ఆహ్వానం.
- వారసత్వ సంపద పునరుద్ధరణలో ఫౌండేషన్ కీలక పాత్ర.
- మూసీ పునరుజ్జీవానికి ప్రణాళికలు సిద్ధం.
- సిటీ కాలేజ్, ఉస్మానియా ఆస్పత్రి పునరుద్ధరణకు సాయం కోరుతున్న ప్రభుత్వం.
- డిసెంబర్ 7--9న ప్యూచర్ సిటీలో గ్లోబల్ సమిట్.

హైదరాబాద్: తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగాఖాన్-ఎతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. గ్లోబల్ సమిట్‌కు హాజరుకావాలని ఆయన్ను సీఎం ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ అగాఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవముందని చెప్పారు. "వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అగాఖాన్ ఫౌండేషన్‌ది అత్యంత కీలకపాత్ర. ఫౌండేషన్ సాయంతో మండలి భవనం, కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించుకున్నాం. మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. సిటీ కాలేజ్, ఉస్మానియా ఆస్పత్రి భవనాల పునరుద్ధరణకు సాయం కోరుతున్నాం. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమిట్ నిర్వహిస్తున్నాం. 100కు పైగా దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారు"అని సీఎం తెలిపారు.

## రష్యాపై ఆంక్షల బిల్లులో భారత్ పేరు..

### ట్రంప్ సర్కార్‌కు ప్రతిపాదన



రష్యా చమురు కొనుగోలు చేసే దేశాలపై అమెరికా టారిఫ్‌ల ప్రతిపాదన.

- ఆంక్షల బిల్లులో భారత్ పేరును చేర్చాలని ప్రతిపాదన.
- భారత్‌తో పాటు చైనా, తుర్కియే సహా 10 దేశాల పేర్లు.
- ఈ దేశాలపై 100% టారిఫ్‌లకు ప్రతిపాదన.
- రష్యాపై ఒత్తిడి పెంచేందుకు అమెరికా కొత్త బిల్లు.
- సెనెట్‌లో బిల్లు ఇప్పటికే 86-11తో ఆమోదం.
- ప్రతినిధుల సభ ఆమోదం, అధ్యక్షుడి సంతకంతో చట్టం.

మిగతాది 2లో



మిగతాది 2లో

## నేను చెప్పేవి అబద్ధాలైతే.. రాజకీయాల నుంచి వైదొలగుతా: మాధవరం కృష్ణారావు






## సీఎం రేవంత్‌రెడ్డితో నాకు గొడవల్లేవ్: మహేశ్‌కుమార్ గౌడ్




మిగతాది 2లో

## ఏపీలో పురపాలక ఎన్నికల దిశగా ఈసీ అడుగులు



మిగతాది 2లో

- ఏపీలో పురపాలక సంఘాల ఎన్నికల నిర్వహణ సన్నద్ధత ప్రక్రియ వేగవంతమైంది.

# సంపాదకీయం

## ప్రత్యామ్నాయ సౌందర్యశాస్త్రం

కాలం మారినా సమాజం మారినా తరాలు మారినా సాహిత్యాన్ని చూసే చూపు కూడా మారినా, కొన్ని పుస్తకాలు పాతబడవు. వాటిలోని ప్రశ్నలు ప్రతి కొత్త కాలంలో కొత్త అర్థంతో మన ముందుకు వస్తూనే ఉంటాయి. పాతికేళ్ళక్రితం వెలువడిన 'వెంటాడే కలాలు -- వెనుకబడిన కులాలు' అలాంటి సంకలనం. ఇది జూలూరు గౌరీశంకర్ సంపాదకత్వంలో 2001లో వెలువడింది. దీని ప్రాధాన్యం కేవలం బీసీ జీవితాలను సాహిత్యంలోకి తీసుకురావడంలో లేదు. ఆ జీవితాలు కవిత్వంగా మారినప్పుడు ఏమి మారింది-- అనుభవం మాత్రమేనా? భాష, రూపం, ప్రతీక, దేహ బోధ, శబ్దం, కవితా స్వరం కూడా మారాయా? అనే ప్రశ్నను ముందుకు తీసుకురావడంలో ఉంది.

సాహిత్యం గుర్తించే అనుభవాల పరిధిని, వాటిని వ్యక్తీకరించే భాషా--రూపాల పరిధిని, వాటిని విలువైనవిగా భావించే ప్రమాణాల పరిధిని విస్తరించడాన్ని ప్రత్యామ్నాయ సౌందర్య శాస్త్ర ప్రతిపాదనకు మూలంగా భావిస్తే-- అలాంటి ప్రతిపాదన ఈ 'వెంటాడే కలాలు -- వెనుకబడిన కులాలు' సంకలనంలో జరిగిందని గమనిస్తాం. కవితలోకి వచ్చిన అనుభవం భాషను మార్చితే, కొత్త ప్రతీకను నిర్మిస్తే, పాత రూపాన్ని పునర్నిర్మిస్తే, శబ్దానికి కొత్త అర్థం ఇస్తే, దేహాన్ని కొత్త దృష్టితో చూపిస్తే, మౌఖికతను సాహిత్య భాషగా నిలబెడితే, ఒక సాధారణ వస్తువును సామాజిక జ్ఞాపకంగా మార్చితే, అక్కడ సౌందర్య విస్తరణకు అవకాశం ఏర్పడుతుంది. ఈ విస్తరణ ఈ సంకలనంలో మూడు స్థాయిల్లో జరుగుతుంది. మొదటిది వస్తు విస్తరణ-- ఇంతవరకు అంచున ఉన్న వృత్తులు, శ్రమలు, జీవన అనుభవాలు కవితా వస్తువులుగా ప్రవేశించాయి. రెండోది రూపాత్మక విస్తరణ-- ఆ అనుభవాలు పాత కవితా రూపాల్లో మాత్రమే కాకుండా సంభాషణ, పత్రరూపం, మౌఖిక పలుకు, వస్తు ప్రతీక, శబ్ద నిర్మాణం వంటి భిన్న పద్ధతుల్లో వ్యక్తమయ్యాయి. మూడోది ప్రమాణాత్మక విస్తరణ-- ఒకప్పుడు సాహిత్యానికి తక్కువగా పరిగణించబడిన భాష, దేహం, వస్తువు, శబ్దం, అనుభవం కూడా సౌందర్యాన్ని నిర్మించగలవని నిరూపించాయి.

ఈ సంకలనంలో ఇరవై మూడు మంది బీసీ కవులు, కవయిత్రులు అట్టడుగు కులాల శ్రమైక జీవన సంస్కృతిని, వారి ఆత్మకథనాత్మక అనుభవాలను కొత్త కవితా వస్తువులుగా స్వీకరించారు. అంబటి వెంకన్న, అనిశెట్టి రజిత, బాణాల శ్రీనివాసరావు, బెల్లి యాదయ్య, జి. విజయలక్ష్మి, జూలూరు గౌరీశంకర్, నాళేశ్వరం శంకరం, ప్రసాదమూర్తి, సీతారాం వంటి కవులు తమ కలాల ద్వారా సరికొత్త జీవిత దృశ్యాలను పాఠకుల ముందుంచారు. స్వర్ణకార--కమ్మరుల కొలిమి సెగలు, గొర్రెల కాపరుల మందల పయనం, నాయీ బ్రాహ్మణుల నిత్య క్షవరం, చేనేత మగ్గాల సంక్షోభం, దేవదాసీ--కళావంతుల సామాజిక ఆర్తి వంటి విభిన్న కులవృత్తుల సంక్లిష్ట వాస్తవాలు ఇందులో ఆవిష్కృతమవుతాయి.

తెలుగు సాహిత్యంలో శ్రమ, పేదరికం, అసమానత, అట్టడుగు జీవితం మొదటిసారి బీసీ సాహిత్యం వల్లనే కనిపించాయని ఇక్కడ చెప్పటం లేదు. ఆ అనుభవాలకు తెలుగు సాహిత్యంలో ముందే స్థానం ఉంది. 'వెంటాడే కలాలు' ప్రత్యేకత బీసీ వృత్తి--జీవన అనుభవం తనదైన భాష, వస్తు ప్రపంచం, శారీరక అనుభవం, వృత్తి జ్ఞానం, కుటుంబస్మృతి, కుల సంబంధం వంటి అంశాలతో కవితా నిర్మాణాన్ని ఎలా ప్రభావితం చేసిందో చూడటంలో ఉంది. అనుభవం కొత్తది కావడం కంటే, ఆ అనుభవం కళాత్మకంగా ఎలా రూపాంతరం చెందిందన్నదే ఇక్కడ విమర్శ చేయవలసిన అంశం.

సీతారాం 'రెజ్యూమ్' కవిత అధికారిక బయోడేటా నమూనాను స్వీకరిస్తూ 'చిరునామా: అవమానం/ ఆత్మన్యూనత', 'కులం: మంగలి' వంటి వివరాలను పేరుస్తుంది. ఆ విధంగా అర్హత, గుర్తింపు అనే ఆధునిక భావనలను అది నిలదీస్తుంది. కాగితపు ధ్రువపత్రాలే అర్హతను నిర్ణయిస్తాయనే వ్యవస్థకు ఎదురుగా, కులవ్యవస్థ మిగిల్చిన గాయాల అనుభవ పత్రాన్నే పాఠకుల ముందుంచడం ఈ కవిత ప్రధానంగా చేసిన కళాత్మక పని. మరీ ముఖ్యంగా, 'రెజ్యూమ్' అనే అధికారిక పత్రరూపాన్ని కవితగా ఉపయోగించడం ద్వారా కవి విషయాన్ని మాత్రమే మార్చలేదు, రూపాన్నే మార్చాడు.

అనిశెట్టి రజిత రచించిన 'దొర్సానీ ఓ దొర్సానీ' కవితలో దేహబోధ మరో ముఖ్యమైన సౌందర్య విస్తరణగా కనిపిస్తుంది. సాధారణంగా దేహబోధ అంటే తన శరీరం పట్ల ఉండే అవగాహన. ఇక్కడ మాత్రం దేహబోధ అంటే శరీరంపై, శరీరంలో, శరీరం ద్వారా వ్యక్తమయ్యే జీవనానుభవాన్ని సౌందర్యానుభవంగా గుర్తించే దృష్టి. 'ఇన్నొద్దులు నువు కాలుకింద బెడితే/ నీ అరికాల్లకు నొప్పయితదని నా అరచేతుల్ని పర్సిన' అనే వ్యక్తీకరణలో అరచేతులు కేవలం శరీరంలోని ఒక భాగంగా కనిపించవు, అవి ఒక స్త్రీ జీవితంలో పేరుకున్న శ్రమ, బాధ, అవమానం, వర్గ--కుల దోపిడీ అనుభవాలకు గుర్తులుగా నిలుస్తాయి. శరీరంపై పడిన గాయాలు శరీరంలోనే మిగిలిపోకుండా కవితలో భావంగా మారతాయి. ఇక్కడ దేహం బయటి నుంచి చూసే అలంకార రూపం కాదు, లోపల నుంచి మాట్లాడే జీవితం. అందువల్ల ఇక్కడ సౌందర్యం దేహం బాహ్య ఆకృతిలో కాక, ఆ దేహం మోసిన అనుభవంలో, 'నా ఆత్మగవురం మర్లబడి / నెత్తురు బొట్టై రాలుతున్న నా కన్నీళ్ల సాచ్చిగా' అన్న ఆత్మగౌరవ ప్రకటనలో కనిపిస్తుంది.

బాణాల శ్రీనివాసరావు రచించిన 'కుంపటి'లో రూపాంతరం మరో స్థాయిలో జరుగుతుంది. 'పనిముట్లు రకరకాల రాగాలు పలికేవి/ జాతికారు పాడే జావళీలతో/ పట్కారు చేసే పదనిసల లయల్తో/ పట్టెడ మొద్దు అందించే కాంగో మోతల్తో' అనే వ్యక్తీకరణలో పనిముట్టు ఒక శబ్దవస్తువు నుంచి సంగీతానుభవంగా మారుతుంది. కొలిమి పనిలో వినిపించే మోత, దెబ్బ, చలనం, పునరావృతం-- ఇవన్నీ కవి చెవిలో లయగా మారతాయి. సౌందర్యం మృదువైన వాద్యాల నాదంలోనే ఉంటుందని అనుకున్న సంప్రదాయ దృష్టి ఇక్కడ విస్తరిస్తుంది. కంసాలి, కమ్మరి పనిముట్ల శబ్దం కూడా కవితలో సంగీతంగా వినిపించగలదని 'కుంపటి' చూపిస్తుంది.

జూలూరు గౌరీశంకర్ రచించిన 'కొలిమి'లో "పెద్ద బాడిశ నా చేతి పొడిగింపేకాదు, తరతరాల నాగలికి, నాగరికతకు దీర్ఘకాలిక కొనసాగింపు" అనే భావనతో వస్తువు నుంచి ప్రతీకకు కవిత ప్రయాణం మొదలవుతుంది. బాడిశ చేతి పొడిగింపుగా, సృష్టి సాధనంగా, చరిత్రను మోసే ప్రతీకగా మారుతుంది. ఇక్కడ కళాత్మక ప్రక్రియ పనిముట్టు ప్రతీకీకరణ. శిల్పాన్ని చూసే చూపు నుంచి శిల్పాన్ని సృష్టించే సాధనాన్ని చూసే చూపుకు కవిత మారుతుంది.

బెల్లి యాదయ్య 'పాదాలు' కవిత శరీరంలోని అట్టడుగు భాగాన్ని కవితా కేంద్రంగా నిలబెడుతుంది. 'పాదాలు చాలా గొప్పవి' అనే మాటతో మొదలయ్యే ఆలోచన శరీర భాగాన్ని కేవలం నడవడానికి మాత్రమే ఉన్న అంగంగా చూడదు. నేలను తాకుతూ జీవనం సాగించే మనిషి సమస్త అనుభవాలకు అవి అసలైన వెన్నెముక. "మురికిని భరిస్తూ ముఖానికి పరిమళాలను జతచేస్తాయి/ పాచిని నాకుతూ నాలుకకు ఫలహారాన్ని అందిస్తాయి/...పాదాల నుంచి పుట్టినందుకు/ చరిత్రహీనున్ని కాదు నేను చరిత్రకారుణ్ని" అని కవి ప్రకటించడం ద్వారా సాహిత్యం ఇంతవరకు ఏ దేహాన్ని చూస్తూ వచ్చింది, ఏ భాగాన్ని తక్కువ చేసి వదిలేసింది అనే మౌలిక ప్రశ్న ముందుకు వస్తుంది.

మందరపు హైమవతి రచించిన 'జ్యూయలరీ షాపు' కవితలో జీవితం సంప్రదాయ సౌందర్యపు అలంకరణల ద్వారా కాక, శ్రామికుల విధ్వంస అనుభవాల ద్వారా కనిపిస్తుంది. "వందల చందమామలు/ ఒక్కసారే విరిసిన/ దీపాల వెలుగులో/ ధగధగ మెరిసే షాపు" అనే దృశ్యం కేవలం ఒక వైభవోపేత వాతావరణాన్ని చూపించదు, ఆ వెలుగు వెనుక "అప్పులు తీర్చలేక / ఆత్మహత్య చేసుకొన్న / మా అన్నయ్య శవచిత్రం" దాగి ఉందన్న భయానక నిజాన్ని గుర్తుచేస్తుంది. కవితలో వెలుగు ఒక అలంకార దృశ్యంగా నిలవకుండా, దోపిడీకి గురవుతున్న మనుషుల జీవితాలపై పడే చూపుగా మారుతుంది. ఈ కవితలో ప్రత్యామ్నాయ సౌందర్యం కొత్త అలంకరణలను చూపించడంలో లేదు, ఆడంబరాల వెనుక అణగిపోయిన కళాకారుల 'మట్టిగొట్టుకొన్న వేళ్ళు' మోసిన విషాదానికే కవితా విలువను ఇవ్వడంలో ఉంది.

జి. విజయలక్ష్మి రచించిన 'పొదిలో కత్తి' కవితలో ఒక పనిముట్టు పీడిత స్త్రీ ప్రతిఘటనకు, సాంస్కృతిక ధిక్కారానికి ప్రతీకగా మారుతుంది. 'పొదిలో కత్తి' అనే శీర్షికే ఒక అణగారిన కులవృత్తి ప్రపంచాన్ని మన ముందుకు తెస్తుంది. కత్తి ఇక్కడ కేవలం క్షవరం చేసే పనిముట్టు మాత్రమే కాదు, దొరల వెట్టిచాకిరీని, అవమానాలను, కామపు చూపులను ఎదురించి నిలబడే పోరాట సాధనం. "దొరగాడి దొడ్డిగుమ్మంకాడ/ నీల్ల తొట్టివయ్యావు నువ్వు" అంటూ భర్త దాస్యత్వాన్ని ప్రశ్నిస్తూనే, "పొదిలో కత్తికి మెత్తగా పదునెట్టు/ గడ్డాలు తడిపె గిన్నెలో ఆల్ల రగతం పిండు" అని కవిత గర్జిస్తుంది. శ్రమజీవి చేతిలోని వస్తువు తిరుగుబాటు ఆయుధంగా మారిపోతుంది. అందువల్ల ఇక్కడ ప్రత్యామ్నాయ సౌందర్యం పనిముట్టును వర్ణించడంలో లేదు, దాని వెనుక ఉన్న శ్రమను, బహుజన స్త్రీ రగిలించిన చైతన్యాన్ని కవితా ప్రతీకగా మలచడంలో ఉంది.

ఈ కవితలను సమగ్రంగా పరిశీలించినప్పుడు ప్రత్యామ్నాయ సౌందర్యం ఒకే మూసలో తయారవడం లేదని స్పష్టమవుతుంది. కాబట్టి 'బీసీ సాహిత్యం' అనే పదాన్ని కేవలం రచయిత కులపరిచయంతో నిర్వచించలేం.

## నేను చెప్పేవి అబద్ధాలైతే.. రాజకీయాల నుంచి వైదొలగుతా: మాధవరం కృష్ణారావు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అసెంబ్లీలో తన గురించి చేసిన ప్రస్తావనపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పందించారు. హైదర్‌నగర్‌లో 145, 163 సర్వే నంబర్లలోని భూమి చాలా ఏళ్లుగా రిజిస్ట్రేషన్లు కావట్లేదని మంత్రి తప్పుదోవ పట్టించారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కూడా ఏడాదిపాటు రిజిస్ట్రేషన్లు జరిగినట్లు తెలిపారు. 22ఏపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీకి రానిస్తే.. 22ఏపై అన్ని ఆధారాలతో నిరూపిస్తానని, తాను చెప్పేవి అబద్ధాలైతే రాజకీయాల నుంచి వైదొలగుతానని కృష్ణారావు అన్నారు.

# ఏపీలో పురపాలక ఎన్నికల దిశగా ఈసీ అడుగులు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ఏపీలో పురపాలక సంఘాల ఎన్నికల నిర్వహణ సన్నద్ధత ప్రక్రియ వేగవంతమైంది. ఇందులో భాగంగా మరో 12 నగరపాలక సంస్థలు, 29 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో వార్డుల వారీగా ఫొటో ఓటర్ల జాబితాల తయారీ, ప్రచురణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు రెండు వేర్వేరు నోటిఫికేషన్లను జారీ చేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. ఫారం-1 నోటీసుతో పాటు వార్డుల వారీ ఫొటో ఓటర్ల జాబితాలను ఈనెల 22న ప్రకటించాలని పేర్కొన్నారు. 2026 జనవరి 1వ తేదీని అర్హత తేదీగా పరిగణించి, తాజా అసెంబ్లీ ఓటర్ల జాబితా ఆధారంగా రూపకల్పన చేయాలని సూచించారు.

మొత్తం 17 నగర పాలక సంస్థలకు గాను విజయనగరం కార్పొరేషన్‌లో వార్డుల పునర్విభజన ప్రక్రియ ముందుగా పూర్తి కావడంతో అక్కడ సెప్టెంబరు 3 నాటికే ఓటర్ల జాబితా ప్రచురణ పూర్తయింది. అలాగే, రాష్ట్రంలోని 106 పురపాలక, నగర పంచాయతీల్లో డిలిమిటేషన్ పూర్తయిన 58 చోట్ల కూడా సెప్టెంబరు 3నే జాబితాలను వెల్లడించారు. మిగిలిన 12 నగర పాలక సంస్థలు, 29 పురపాలక, నగర పంచాయతీల్లో వార్డుల పునర్విభజన ప్రక్రియ సెప్టెంబరు 14 నుంచి 17 మధ్య పూర్తి కానున్నందున.. ఆయా చోట్ల ఓటర్ల జాబితా ప్రచురణకు కొత్త తేదీని ఖరారు చేయాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సెప్టెంబరు 13న ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని పరిశీలించిన ఎస్ఈసీ.. సెప్టెంబరు 22ను ప్రచురణ తేదీగా ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తాజా ఓటర్ల జాబితాల ప్రచురణతో ఆయా పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల నిర్వహణకు ఎస్ఈసీ సిద్ధం అవుతోంది. మేయర్లు, పురపాలక ఛైర్మన్లు, వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారు చేయడానికి ప్రభుత్వానికి మరింత మార్గం సుగమం కానుంది. సంబంధిత కార్పొరేషన్ కమిషనర్లు , మున్సిపల్ కమిషనర్లు ఈ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## కోచింగ్ కేంద్రాలు రాజకీయ కుట్రలకు వేదిక కాకూడదు: చంద్రబాబు

అమరావతి: కోచింగ్ కేంద్రాలు రాజకీయ కుట్రలకు వేదిక కాకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కోచింగ్ సెంటర్ల అంశంపై సీఎం సమీక్ష నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా నడిచే కోచింగ్ సెంటర్లపై చట్టపరంగా కొరడా ఝుళిపించాలని అధికారులను ఆదేశించారు. అభ్యర్థులను రాజకీయ ఆందోళనలకు వినియోగిస్తే.. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోచింగ్ సంస్థలపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. అభ్యర్థులు రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా.. పరీక్షలపైనే దృష్టి పెట్టాలని సీఎం సూచించారు.

### పాన్‌ఐఐటీ ఆంధ్రప్రదేశ్ సమ్మిట్‌లో యువత పాల్గొనాలి: సీఎం

స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణంలో యువత శక్తి, ఆలోచనలు, నైపుణ్యాలే కీలకమని చంద్రబాబు స్పష్టం చేశారు. అక్టోబర్ 3న విజయవాడలో జరిగే పాన్‌ఐఐటీ ఆంధ్రప్రదేశ్ సమ్మిట్-2026లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, డీప్‌టెక్, స్పేస్‌టెక్, క్లీన్ ఎనర్జీ, డేటా సెంటర్లు, అధునాతన తయారీ రంగాలకు ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా ఎదుగుతోందని వెల్లడించారు. యువ ఆవిష్కర్తలు, పారిశ్రామికవేత్తలు, ఐఐటీ పూర్వ విద్యార్థులు, టెక్నాలజీ నిపుణులు తమ ఆలోచనలు, అనుభవంతో ఈ ప్రయాణంలో భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## రష్యాపై ఆంక్షల బిల్లులో భారత్ పేరు..

మొదటిపేజీ తరువాయి



రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే భారత్, చైనా వంటి దేశాలపై టారిఫ్‌లతో విరుచుకుపడేందుకు అమెరికా సర్కార్ సిద్ధమవుతోంది. ఇందుకు సంబంధించిన కీలక బిల్లును ఈ వారం ప్రతినిధుల సభ ముందుకు తీసుకురానుంది. అయితే, ఈ బిల్లు లో భారత్ పేరును ప్రత్యక్షంగా చేర్చాలని డెమోక్రటిక్ పార్టీ చట్టసభ్యులు ప్రతిపాదించారు.

దివంగత సెనెటర్ లిండ్సే గ్రాహమ్ పేరు మీదుగా తీసుకొచ్చిన ఈ శాంక్షనింగ్ రష్యా ఇరాన్ యాక్ట్ 2026ను అమెరికా సెనెట్ ఇప్పటికే 86-11తో ఆమోదించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ బిల్లులో రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాల (=బం౦ంఖుఅ ఎత్తీఖుఎవ ్ఖుతీఅవతీం) పేర్లను నేరుగా ప్రస్తావించలేదు. కేవలం చమురు, గ్యాస్‌ను దిగుమతి చేసుకునే ఐదు అతిపెద్ద దేశాలంటూ పేర్కొన్నారు. దీన్ని సవరించాలని తాజాగా చట్టసభ్యులు ప్రతిపాదించారు.

100 శాతం టారిఫ్‌లు ఎదుర్కొనే దేశాల జాబితాలో భారత్‌తో పాటు చైనా, తుర్కియే, అజర్‌బైజాన్, హంగేరీ, స్లోవేకియా, యూఏఈ, సింగపూర్, కజకిస్థాన్, కిర్గిస్థాన్ పేర్లను చేర్చాలని డెమోక్రటిక్ పార్టీ సభ్యుడు స్టేనీ హోయర్ ప్రతిపాదించారు. ప్రతినిధుల సభలో ఈ బిల్లు ఆమోదం పొందిన తర్వాత అధ్యక్షుడి సంతకంతో ఇది చట్టరూపం దాల్చనుంది. నవంబరులో జరిగే మధ్యంతర ఎన్నికలకు ముందే ఈ బిల్లును ఆమోదింపచేసుకోవాలని ట్రంప్ సర్కారు భావిస్తోంది. కాగా.. రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై విస్తృత సుంకాలను విధించే అధికారాన్ని అధ్యక్షుడికి కల్పించే సెక్షన్ 113ను పూర్తిగా రద్దు చేయాలని కోరుతూ మరో డెమోక్రటిక్ నేత ప్రతిపాదించడం గమనార్హం.

ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ముగించేలా రష్యాపై ఒత్తిడి పెంచేందుకు అగ్రరాజ్యం ఈ బిల్లును తీసుకొచ్చింది. అప్పట్లో దీనిని ట్రంప్ ఆర్థిక బంకర్ బస్టర్‌గా అభివర్ణించారు. రష్యా అధికారులు, ఆర్థిక సంస్థలు, ఇంధన ప్రాజెక్టుల లక్ష్యంగా ఈ బిల్లును రూపొందించారు. మాస్కో నుంచి చమురు దిగుమతులు చేసుకునే దేశాలపై అధ్యక్షుడు అసాధారణ స్థాయిలో సుంకాలు విధించే అధికారం ఈ బిల్లుతో లభిస్తుంది.

# జెన్ జీ, జెన్ ఆల్ఫా చెప్పేది వినేందుకు మేం సిద్ధమే: నిర్మలా సీతారామన్

మొదటిపేజీ తరువాయి

జెన్‌జీ , జెన్ ఆల్ఫా తరాలకు చెందిన యువత కూడా నాయకత్వ బాధ్యతలు స్వీకరించాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పిలుపునిచ్చారు. యువత ఆశయాలను వినడానికి దేశం సిద్ధంగా ఉందని.. వారు ముందుకు రావాలని కోరారు. దేశం మనకు ఏం చేసిందని ప్రశ్నించకుండా.. మనం దేశం కోసం ఏం చేశామని ప్రశ్నించుకోవాలని సూచించారు. తమిళనాడు లోని డాక్టర్ ఎం.జి.ఆర్. ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 36వ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. 'మిమ్మల్ని మీరు జెన్‌జీ, జెన్ ఆల్ఫా అని పిలుచుకున్నా సరే.. మీరు చెప్పేది వినడానికి మేమంతా సిద్ధంగా ఉన్నాం. కానీ మీ చుట్టూ ఏం జరుగుతోంది? అందులో మీ పాత్ర ఏమిటి?, మీరు దేశం కోసం ఏం సాధించవచ్చు? అనే విషయాల గురించి తప్పక ఆలోచించాలి. దేశ ప్రయోజనాల విషయంలో ఎప్పుడూ రాజీ పడకూడదు. దేశం సురక్షితంగా, బలంగా ఉంటేనే మనం నివసించడానికి ఒక ఇల్లు ఉంటుంది. పలు ప్రపంచ దేశాల్లో యుద్ధాలు, ఘర్షణల కారణంగా పౌరులు నిర్వాసితులుగా మారుతున్న పరిస్థితులను మనం చూస్తున్నాం. కానీ మనకు ఆ పరిస్థితి లేదు.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం , పశ్చిమాసియాలో ఘర్షణలు వంటి అనిశ్చితుల వల్ల ప్రపంచ దేశాల్లో ముడి చమురు, గ్యాస్, ఎరువుల సరఫరా ప్రభావితం అవుతోంది. అయినప్పటికీ భారత్ అన్ని పరిస్థితులను ఎదుర్కొని.. 7.8 శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. ప్రధాని మోదీ నేతృత్వంలోని బలమైన ప్రభుత్వమే ఈ స్థిరత్వానికి కారణం. యువత కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో అవకాశాలు కల్పిస్తోంది. జీవితంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా.. ధైర్యంగా ముందుకు సాగాలి. అప్పుడే అనుకున్నది సాధించగలం' అని నిర్మలా సీతారామన్ విద్యార్థులకు సూచించారు.

## యూపీఐ చెల్లింపులకు ఛార్జీలు..

మొదటిపేజీ తరువాయి

రూ.2000 వరకు ఉండే యూపీఐ లావాదేవీల పై బ్యాంకులు/పేమెంట్ సర్వీసు ప్రొవైడర్లు ఛార్జీలు వసూలు చేయరాదని కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌పై కాంగ్రెస్ స్పందించింది. యూపీఐ చెల్లింపులకు ఛార్జీలు.. ట్రంప్‌ను బుజ్జగించేందుకేనా..? కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. రూ.2వేలు దాటిన యూపీఐ లావాదేవీలపై ఫీజులు విధించడానికి కేంద్రం నిశ్శబ్దంగా మార్గం సుగమం చేసిందంటూ విమర్శించారు.

"దేశంలో రూ.2వేలు దాటిన యూపీఐ లావాదేవీల సంఖ్య 5 శాతం మాత్రమే అయినప్పటికీ.. అవి మొత్తం విలువ పరంగా సుమారు 65 శాతం వాటాను కలిగి ఉన్నాయి. భారత్‌లోని జీరో ఎండీఆర్ పాలసీని అమెరికా పేమెంట్ కంపెనీలు ఎప్పటినుంచో వ్యతిరేకిస్తున్నాయి. ఆ కంపెనీల ఆకాంక్షలకు అనుగుణంగా మోదీ ప్రభుత్వం విధానంలో మార్పు చేసుకుంటోంది. అమెరికాతో వాణిజ్య ఒప్పందం విషయంలో రాజీ పడిన ప్రధాని మోదీ.. మరోసారి అమెరికా (ఖూూ) ఒత్తిడికి లొంగిపోతున్నారు. ఆకాశాన్నంటుతున్న ద్రవ్యోల్బణం కారణంగా సామాన్యుడి జేబులు ఇప్పటికే ఖాళీ అయ్యాయి. టోకు ద్రవ్యోల్బణం 10 శాతానికి చేరువలో ఉండగా.. 'డిజిటల్ చెల్లింపుల పన్ను' విధించడం ద్వారా ప్రజల మిగిలిన పొదుపును కూడా ప్రభుత్వం నాశనం చేయాలని ప్రణాళిక వేసింది. పదేళ్ల క్రితం పెద్ద నోట్ల రద్దు దేశ ఆర్థిక వ్యవస్థకు గట్టి దెబ్బ కొట్టింది.

పెద్ద నోట్ల రద్దు వల్ల కలిగే వినాశకరమైన పరిణామాలపై ప్రశ్నలు తలెత్తినప్పుడు.. డిజిటల్ చెల్లింపులను, నగదు రహిత ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడానికే పెద్ద నోట్లు రద్దు చేశామని ప్రభుత్వం వాదించింది. రూ.5 వేల లావాదేవీలపై రూ. 25, రూ.10వేల లావాదేవీలపై రూ.50 వరకు పన్ను విధించే అవకాశం ఉందని నివేదికలు చెపుతున్నాయి.. ఇది నిజమేనా? ఎండీఆర్.. ద్వారా వ్యాపారులపై పడే అదనపు భారం చివరికి పెరిగిన ధరల రూపంలో సగటు వినియోగదారుడిపైనే పడుతుందని ప్రభుత్వం గ్రహించడం లేదా? ద్రవ్యోల్బణంతో అల్లాడుతున్న ప్రజలకు ఉపశమనం కలిగించాల్సింది పోయి, మోదీ ప్రభుత్వం ప్రతిరోజూ వారి జేబులు ఖాళీ చేయడానికి కొత్త కొత్త మార్గాలను అన్వేషిస్తోంది" అని కాంగ్రెస్ (జశీఅస్త్రతీవంం) నేతలు దుయ్యబట్టారు.

## ఆ కుటుంబంలో ఐదుగురు తోబుట్టువులకు.. నీట్‌లో సీట్లు

మొదటిపేజీ తరువాయి

కడు పేదరికం, అరకొర వసతులు ఇబ్బంది పెట్టినా.. వాటిని దాటుకుని ప్రాణం పోసే వైద్య వృత్తి వైపు అడుగులు వేశారు. ఒకరి తర్వాత ఒకరు నీట్ లో ఉత్తీర్ణత సాధించి వైద్య విద్య లో ప్రవేశం పొందారు. ఓ నిరుపేద ఆదివాసీ రైతు కుటుంబంలో పుట్టిన ఐదుగురు అన్నాచెల్లెళ్ల కథ ఇది..!

ఒడిశా లోని కంధమాల్ జిల్లా సికాబడి గ్రామానికి చెందిన బృషినాయక్, అనుశాయ దంపతులది నిరుపేద కుటుంబం. ఉన్న కొద్దిపాటి భూమిలో వ్యవసాయం చేస్తుంటారు. కొన్నిసార్లు కుటుంబాన్ని పోషించేందుకు బృషి నాయక్ వలసకూలీగా ఇతర రాష్ట్రాల్లో పనిచేశారు. అతడు చదువుకోలేదు, కానీ చదువు ఎంత ముఖ్యమో అర్థం చేసుకున్నారు. అందుకే, ఎంత కష్టమైనా సరే పిల్లలను చదివిస్తున్నారు.

అన్న స్ఫూర్తితో..

తండ్రి బృషినాయక్ కష్టం చూసిన కుమారుడు బిబీశన్ మంచిగా చదువుకుని నీట్‌లో ఉత్తీర్ణత సాధించాడు. కొరాపూట్‌లోని మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పూర్తిచేసిన అతడు.. ప్రస్తుతం అక్కడే ఇంటర్న్‌షిప్ చేస్తున్నాడు. బిబీశన్ స్ఫూర్తితో పెద్ద చెల్లెలు మోనాలిసా కూడా నీట్‌లో అర్హత సాధించి.. ఇదే మెడికల్ కాలేజీలో వైద్య విద్య రెండో సంవత్సరం చదువుతోంది. ఆ తర్వాత మరో ముగ్గురు చెల్లెల్లు సునేమీ, ఆశ్రియా, మీనాక్షి కూడా ఈ ఏడాది నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి.. ప్రభుత్వ రంగ వైద్య కళాశాలల్లో ప్రవేశం పొందారు.

ఇందులో మీనాక్షి.. బృషి తమ్ముడు జిశియా కుమార్తె. కానీ కొన్ని కారణాల రీత్యా చిన్నతనం నుంచి ఆమెను బృషి దంపతులే పెంచుతున్నారు. "వీళ్లంతా నా పిల్లలే. మా ఇంట్లో మొత్తం 9 మంది ఉంటాం. మరో ఇద్దరు కుమారులు స్కూల్లో చదువుతున్నారు. మా పిల్లలు ఏం కోర్సులు చేస్తున్నారో నాకు తెలియదు. కానీ, వారంతా జీవితాల్లో స్థిరపడి సమాజానికి ఎంతో కొంత మేలు చేస్తే అంతకంటే ఆనందం ఏముంటుంది" అని వీరి తల్లి అనుశాయ ఆనందం వ్యక్తం చేశారు. తమ పిల్లల చదువుల కోసం ఇప్పటికే కొంత రుణం తీసుకున్నామని, అయితే వైద్య విద్య చాలా ఖర్చుతో కూడుకున్నది కావడంతో ప్రభుత్వం తమకు అండగా నిలవాలని బృషి నాయక్ కోరుతున్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డితో నాకు గొడవల్లేవ్: మహేశ్‌కుమార్ గౌడ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: టీపీసీసీ అధ్యక్షుడిగా రెండేళ్ల ప్రయాణం ఎంతో ఉత్సాహంగా సాగిందని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడుతూ.. బూత్ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసినట్లు చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమన్నారు. కుల సర్వేతో తెలంగాణలో నిజమైన సామాజిక న్యాయం జరిగిందన్నారు. కుల సర్వేను కేంద్రం తొక్కి పెట్టడం దురదృష్టకరమని, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దేశ వ్యాప్తంగా అమలు చేస్తామని తెలిపారు."సీఎం రేవంత్‌రెడ్డితో నాకు ఎక్కడా గొడవ జరగలేదు. పార్టీలో భిన్నాభిప్రాయాలు సహజమే. మా మధ్య గ్యాప్ ఉందని, గొడవ జరిగిందని ప్రచారం జరుగుతోంది. అలాంటివి ఏమీ లేవు. సీఎంతో అభిప్రాయ భేదాలు వచ్చినా సాయంత్రానికే సరి చేసుకున్నాం. పార్టీ విషయంలో సీఎం ఎప్పుడూ జోక్యం చేసుకోలేదు. బీసీ మంత్రిని తొలగించినప్పుడు నేను కూడా బాధపడ్డా. ఏఐసీసీ నిర్ణయం మేరకే సురేఖపై చర్యలు తీసుకున్నాం. క్రమశిక్షణ తప్పితే ఎవరిపైన అయినా చర్యలు తప్పవు. క్రమశిక్షణ విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఏఐసీసీ నిర్ణయించింది" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

# చెన్నూర్ ను ఆధునిక పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం,

- 2027 గోదావరి పుష్కరాలకు చెన్నూర్ లో 70 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు
- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15, 2026:**





చెన్నూర్ ను ఆధునిక పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నామని, 2027 జూలైలో జరగనున్న గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ లో పుష్కర ఘాట్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, నీటిపారుదల శాఖ అధికారి విష్ణు, మండల తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ లతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు 2027 కొరకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనుల కొరకు వేయి కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, ఇందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చెన్నూర్ లో పుష్కరాలు, మౌలిక వసతుల అభివృద్ధి కొరకు 70 కోట్ల రూపాయలతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. సుమారు 8 కోట్ల రూపాయలతో పుష్కర ఘాట్లు, స్నానపు గదులు, రహదారులు తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, పుష్కరాలకు దాదాపు 1 లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా రోడ్లు, త్రాగునీరు, పారిశుధ్యం, లైటింగ్, పార్కింగ్ తదితర మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గోదావరి రోడ్డుతో పాటు చెన్నూర్ పట్టణంలోని రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని, అంబేద్కర్ విగ్రహం నుంచి చెన్నూర్ వరకు సుమారు 5 కోట్ల 50 లక్షల రూపాయలతో రోడ్డు విస్తరణ, లైటింగ్ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు విస్తరణలో షాపులు కోల్పోయిన చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా షాపులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని, పేదలు, చిరు వ్యాపారులకు ప్రయోజనం కలిగేలా 1 కోటి 20 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద సుమారు 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి ఇంటికి నల్లా ద్వారా త్రాగునీరు అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. చెన్నూర్ పెద్ద చెరువును సుమారు 17 కోట్ల రూపాయలతో చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, శివ్వారం గోదావరి మొసళ్ల మడుగు ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని, కాళేశ్వరం, ధర్మపురి, బాసర, భద్రాచలం, కోటిలింగాల, చెన్నూర్ లోని అంబ అగస్తేశ్వర ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పుష్కరాల నాటికి ఆలయాలు, పుష్కర ఘాట్లు, రోడ్లు తదితర అభివృద్ధి పనులు పూర్తి చేసి భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. చెన్నూర్ లో నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని ఈ నెలలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అనంతరం పుష్కర ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలో భూమిపూజ నిర్వహించారు. చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు బొక్కలగూడెంలో గౌడ సంఘం కమ్యూనిటీ భవనానికి భూమిపూజ చేశారు. సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో కమ్యూనిటీ భవనం నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. పేద గౌడ కులస్తులలో ఇందిరమ్మ ఇళ్లు లేని అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఇళ్ల సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సన్న బియ్యం పంపిణీ తదితర అంశాలపై మంత్రి సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

అనంతరం జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ప్రాంతంలోని 5వ వార్డులో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు షేర్ ద విజన్ - ఖమ్మం సంస్థ ప్రతినిధి పి.నారాయణ అందజేసిన వాటర్ బాటిల్, నోట్ పుస్తకాలు, క్రీడా సామాగ్రి లతో కూడిన కిట్లను జిల్లా కలెక్టర్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, షేర్ ద విజన్ సంస్థ సభ్యుల తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కిట్లు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో రూఫింగ్ పనుల కొరకు 30 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులు మంజూరు చేయడం జరిగిందని, విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రమైన త్రాగునీటి కొరకు ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు, కాస్మెటిక్ ఛార్జీలు, క్రీడా సామగ్రి తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెస్ ఛార్జీలను 40 శాతం పెంచడం జరిగిందని, ఉపాధ్యాయుల నియామకం చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ మండలం సోమనపల్లిలో ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడుతుందని, విద్యార్థులు అందుబాటులోకి వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చెన్నూర్ లో డిగ్రీ కళాశాల అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న బ్రేక్‌ఫాస్ట్ పథకం ద్వారా విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామని, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు పెరిగిందని తెలిపారు. సోమనపల్లిలో సుమారు 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 100 మందికి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలలకు ఆర్.ఓ. ప్లాంట్ల ఏర్పాటు, నాణ్యమైన ఆహారం, యూనిఫాంలు తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, సొంత భవనాలు లేని పాఠశాలలకు సొంత భవనాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, ఏకరూప దుస్తులు, పుస్తకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో లెర్నింగ్ అవుట్‌కమ్స్ మెరుగ్గా ఉన్నాయని, ఇదే స్థాయిని కొనసాగించేలా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనకు ఎండిపోతున్న పంట పొలాలే సాక్ష్యం

- కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను కాపాడాలి: సామ మహేందర్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిది శ్రీకాంత్ గుప్తా(సెప్టెంబర్ 15)**



వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి విమర్శించారు. రైతుల పరిస్థితికి ఎండిపోతున్న పంట పొలాలే నిదర్శనమని అన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిస్తూ తెలంగాణను పచ్చని పంట పొలాలతో కళకళలాడేలా చేశామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి అంశంపై సరైన దృష్టి సారించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.

కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని సామ మహేందర్ రెడ్డి అన్నారు. నీటి వినియోగం, ప్రాజెక్టుల నిర్వహణ, సాగునీటి సరఫరాపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా కరువు ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు అందించే విషయంలో ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తుండగా పంటలు ఎండిపోయే పరిస్థితి రావడం ఆందోళనకరమన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సాగునీటి పరిస్థితిపై సమగ్ర సమీక్ష నిర్వహించి, రైతులకు అవసరమైన నీటిని అందించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాల విషయంలో రాజకీయాలకు అతీతంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

తెలంగాణకు రావాల్సిన నీటి వాటాను సమర్థవంతంగా వినియోగించుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సామ మహేందర్ రెడ్డి కోరారు. రైతు సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

"రైతు పొలం పచ్చగా ఉంటేనే తెలంగాణ పచ్చగా ఉంటుంది. రైతుకు సాగునీరు అందించడం ప్రభుత్వ ప్రథమ బాధ్యత." అని సామ మహేందర్ రెడ్డి అన్నారు.

# జలమండలి రీడర్ కిరణ్ కుటుంబానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రూ.2 లక్షల ఆర్థిక సహాయం

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 16**



కూకట్పల్లి జలమండలిలో రీడర్ గా పనిచేస్తున్న కిరణ్ మృతి చెందిన విషయం తెలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం ఆయన కిరణ్ కుటుంబాన్ని పరామర్శించి, తన సొంత నిధుల నుంచి రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని గొప్పలు చెప్పిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక ఉన్న ఉద్యోగాలను కూడా తొలగిస్తున్నారని మండిపడ్డారు. ఉద్యోగం పోతుందనే మనస్థాపంతోనే కిరణ్ గుండెపోటుతో మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు.

హైదరాబాద్ మహానగరంలో జలమండలిలో సుమారు 5000 మంది కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్నారని, వారిలో 673 మంది రీడర్లను తొలగిస్తామని జలమండలి శాఖ ఆదేశాలు జారీ చేయడం దారుణమన్నారు. 23 సంవత్సరాలుగా నిబద్ధతతో పనిచేసిన కిరణ్, కుటుంబాన్ని ఎలా పోషించాలనే ఆందోళనతోనే ప్రాణాలు కోల్పోయారని తెలిపారు.

ఎన్నికల సమయంలో జలమండలిలో జీతాన్ని రూ.19,500 కు పెంచుతామని ఇంటింటికీ తిరిగి హామీ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లయినా జీతాలు పెంచకపోగా ఉన్న ఉద్యోగాలు తీసేయడం సిగ్గుచేటని విమర్శించారు. జలమండలి కాంట్రాక్టు ఉద్యోగులకు ఎండీ అశోక్ రెడ్డి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. రక్షణ కల్పించకపోతే సీఎం రేవంత్ రెడ్డి జలమండలి కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ లో కాంట్రాక్టు ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం వేధిస్తున్నా, బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రశ్నిస్తూనే ఉంటామని, ప్రజలు, ఉద్యోగులు ఎవరూ మనస్థాపం చెందవద్దని, రాబోయే రోజుల్లో కాంట్రాక్టు ఉద్యోగులకు పూర్తి రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు బిక్షపతి,సీనియర్ నాయకులు రాములు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వాలు మారితే.... ఒప్పందాలకు భద్రత ఉందా...? : ధర్మరాజుల శంకర్.

- నియోజకవర్గ ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి.

**జన సముద్రం న్యూస్ ,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 15 .**



హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ అనే పద్ధతిలో 186 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను నియోజకవర్గ ఎ ా ్ య ఎ ె ్ ం గ ా చేపట్టబోతున్నామని ఎమ్మెల్యే పాయం చెబుతున్నారని టిడిపి పినపాక నియోజకవర్గ నాయకులు ధర్మరాజుల శంకర్ అన్నారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ అనే పద్ధతిలో చేపట్టబోయే నిర్మాణాలపై నియోజకవర్గ ప్రజలకు అనేక సందేహాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేసి, అవగాహన కల్పించాలని కోరారు. అభివృద్ధి నిధుల విధానాలపై జానంపేట గ్రామంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ధర్మరాజుల శంకర్ మాట్లాడుతూ భారీ స్థాయిలో నిధులు విడుదలపై హర్షాన్ని వ్యక్తం చేసి, నియోజకవర్గ ప్రజల్లో ఉన్న సందేహాలను వ్యక్తం చేశారు. ఈ పథకం దీర్ఘకాలిక ప్రాజెక్టు కావున ఈ పద్ధతిలో నిర్మించబోయే నిర్మాణాల వివరాలు, ఒప్పందాలు, చెల్లింపులు, ప్రభుత్వాల బాధ్యత, జరిగే ఒప్పందాలపై భద్రత తదితర అంశాలను పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, భవిష్యత్తులో ప్రభుత్వాలు మారినప్పుడు చెల్లింపులు, ప్రభుత్వ బాధ్యతలు ఏ విధంగా కొనసాగుతాయో తప్పనిసరిగా వివరించాలని అన్నారు. 186 కోట్ల రూపాయలలో ప్రైవేట్ సంస్థల పెట్టుబడి వివరాలు, ప్రభుత్వం ఈ విధానంలో ఎన్ని సంవత్సరాలు చెల్లింపులు చేస్తాయి అనే వివరాలను ప్రజల ముందు ఉంచాలని కోరారు. ఈ ప్రాజెక్టు ద్వారా చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు వివరాలు, ఒప్పందాలు, టెండర్ ప్రక్రియ, పనుల గడువు, నిర్వహణ బాధ్యత విషయాలను ప్రజలకు స్పష్టంగా తెలుపుతూ పారదర్శకతతో అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు.



**జన సముద్రం న్యూస్ పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 15.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించుకోవడం జరిగింది. గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.వినాయక మండపాలను నిర్వాహకులు విద్యుత్ దీపాలు, పుష్పాలతో అందంగా అలంకరించారు. గణపతి నామస్మరణతో మండపాల పరిసరాలు భక్తి వాతావరణాన్ని సంతరించుకున్నాయి. పలుచోట్ల భక్తులకు అన్నదానం, ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు.

యువత, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు, పోలీసులు తగిన ఏర్పాట్లు చేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి విఘ్నేశ్వరుడి ఆశీస్సులు పొందారు.ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా నిర్వాహకులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, ప్రసాదం తదితర సౌకర్యాలను కల్పించారు. వినాయక చవితి వేడుకలతో గ్రామాల్లో ఆధ్యాత్మిక, పండుగ వాతావరణం నెలకొంది.

# పిడుగుపాటుకు మూగజీవాలు మృతి.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 15 .**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండలంలో గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్న క్రమంలో సోమవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి ఉరుములు, మెరుపులు తోడవడంతో మండలంలోని వెంకట్రావుపేట, సీతారాంపురం గ్రామాల్లో అకస్మాత్తుగా పిడుగులు పడడంతో మూగజీవాలు మృత్యువాత పడ్డ సంఘటనలు చోటుచేసుకున్నాయి. వెంకటరావుపేట గ్రామానికి చెందిన పొనగంటి రమేష్‌కు చెందిన ఎద్దులు మేతకు వెళ్లగా, వ్యవసాయ పొలంలో పిడుగు పడటంతో ఒక దుక్కిటెద్దు , సీతారాంపురం గ్రామానికి చెందిన పశు పోషకుడు బొగ్గం రాజుకు చెందిన గేదె మేత మేస్తుండగా ఒక్కసారిగా పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందినాయి. మూగజీవాల విలువ సుమారు లక్ష రూపాయలకు పైగా ఉంటుందని ,జీవనాధారమైన పాడి గేద,ఎద్దు మృతి చెందడంతో బాధిత రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పశువైద్యాధికారికి సమాచారం అందించారు.పిడుగుపాటుకు పశువులను కోల్పోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని, నష్టపరిహారం అందించి ఆదుకోవాలని స్థానిక గ్రామస్తులు కోరుతున్నారు.

## బొజ్జ గణపయ్యను దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 16





కూకట్పల్లి లో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో కూకట్‌పల్లి వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో కొలువుదీరిన బొజ్జ గణపయ్యను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు దర్శించుకున్నారు. ఉత్సవాల తొలిరోజు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి దివ్యదర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రాజేశ్వరరావు ని ఘనంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు.

అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ కూకట్‌పల్లి వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో గత 51 సంవత్సరాలుగా ఎటువంటి విరామం లేకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఐదు దశాబ్దాలకు పైగా ఒకే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, భక్తి భావాన్ని తరతరాలకు అందిస్తున్న నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలు మాత్రమే కాకుండా, ఐక్యత, సేవా భావం, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే గొప్ప వేదికలని ఆయన పేర్కొన్నారు. నేటి యువత కూకట్‌పల్లి వినాయక భక్త బృందం సభ్యులను ఆదర్శంగా తీసుకుని, వారి ఐక్యత, ఓర్పు, సేవా స్ఫూర్తిని స్ఫూర్తిగా పొందాలని రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ భక్తి, ధర్మం, సేవా మార్గంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలను తొలగించి, సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు ప్రసాదించాలని విఘ్నేశ్వరుడైన శ్రీ బొజ్జ గణపయ్యను ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు.

## కామర్స్ హుజూర్నగర్ పట్టణ కిరాణం మెడికల్ ఫ్యాన్సీ ఐరన్ మర్చంట్స్ అసోసియేషన్ పాలకవర్గం వారి ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 16
సూర్యాపేట జిల్లా హుజూర్నగర్
నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి.



హుజూర్నగర్ పట్టణంలోని వర్తక సంఘ భవనంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు భాగంగా ఘనంగా డప్పు మేలాలతో వినాయకుడిని ఊరేగింపుతో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఆనంద ఉత్సవాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఘనంగా పూజలు నిర్వహించినారు.

## హుజూర్నగర్ పట్టణంలో క్యూబా సంఘీభావ నిధి సేకరణ కార్యక్రమం

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 16
సూర్యాపేట జిల్లా హుజూర్నగర్
నియోజకవర్గ రిపోర్టర్
అలవాల రవి



విజయవంతంహుజూర్నగర్ పట్టణంలో క్యూబా ప్రజలకు సంఘీభావంగా సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన సంఘీభావ నిధి సేకరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ వంతు సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ మాట్లాడుతూ

"క్యూబా ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఆర్థిక ఆంక్షలు, ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ ధైర్యంగా నిలబడుతున్నారు. క్యూబా ప్రజల కష్టాల్లో వారికి అండగా నిలవడం మన కార్మిక వర్గం బాధ్యత. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన ఈ సంఘీభావ నిధి సేకరణలో కార్మికులు తమకు తోచిన సహాయాన్ని అందించడం అభినందనీయం. కార్మిక వర్గం ఎక్కడ ఇబ్బందులు ఎదుర్కొన్నా, అక్కడ సంఘీభావంగా నిలబడే సంప్రదాయాన్ని కొనసాగిస్తాం. సేకరించిన సంఘీభావ నిధి క్యూబా ప్రజలకు చేరే విధంగా సంఘం బాధ్యతగా చర్యలు తీసుకుంటుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి కార్మికుడికి, నాయకుడికి, కార్యకర్తకు ధన్యవాదాలు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొమర రాజు ములకలపల్లి పద్మ కంచు పార్టీ రాంబాబు నగరికంటి అంజయ్య వీరస్వామి రామకృష్ణ సూర్యనారాయణ చారి నాయకులు, కార్మికులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి పనులకు రూ.78 కోట్లు మంజూరు చేయాలని వినతి





●మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన జువ్వాడి నర్సింగ్ రావు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి:
మెట్‌పల్లి
ముక్కెర సతీష్ కుమార్ (ఎడిటర్)

మెట్‌పల్లి: కోరుట్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు గాను సుమారు లిరూ.78 కోట్ల నిధులు మంజూరు చేయాలనిలి తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి లికోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలి గారిని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లిజువ్వాడి నర్సింగ్ రావులి కోరారు. ఈ మేరకు తెలంగాణ సచివాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని జువ్వాడి నర్సింగ్ రావు కలిసి కోరుట్ల నియోజకవర్గంలోని పలు రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లికల్లూర్ హైలెవల్ బ్రిడ్జి, లిలిసిరిపూర్--చిట్టాపూర్ రహదారిని రెండు వరుసల రహదారిగా విస్తరణ, లిలినేషనల్ హైవే--యూసఫ్ నగర్ రహదారిని రెండు వరుసల రహదారిగా విస్తరణ, లిలిమొగిలిపేట గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, లిలివర్షకొండ--గోధూర్ రహదారి రెన్యువల్, లిలిమెట్‌పల్లి--దామరాజ్‌పల్లి--ఖానాపూర్ రహదారి రెన్యువల్‌లి తదితర పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే లిరంగారావుపేట--కేసీఆర్ తండా సమీపంలో స్లాబ్ కల్వర్ట్, లిలివెల్లుల గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకులి అవసరమైన నిధులు మంజూరు చేయాలని జువ్వాడి నర్సింగ్ రావు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జువ్వాడి నర్సింగ్ రావు చేసిన విజ్ఞప్తిపై మంత్రి లికోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలి సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ లేఖ పంపించినట్లు తెలిపారు.

## భూమే మా బతుకు.. రూ.50 లక్షల పరిహారం ఇవ్వాల్సిందే

●డిండి ఎత్తిపోతల భూసేకరణకు వ్యతిరేకంగా చింతపల్లిలో రైతుల భారీ రాస్తారోకోలి

చింతపల్లి, సెప్టెంబర్ 15
(జనసముద్రం న్యూస్ ప్రతినిధి):



డిండి ఎత్తిపోతల పథకం కోసం భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.50 లక్షల న్యాయమైన పరిహారం చెల్లించాలని, లేదంటే భూసేకరణ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చింతపల్లి మండల కేంద్రంలో భూమి బాధిత రైతులు భారీ రాస్తారోకో నిర్వహించారు. వందలాది మంది రైతులు కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్--నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

డిండి ఎత్తిపోతల పథకం పేరుతో తరతరాలుగా సాగు చేస్తున్న సారవంతమైన భూములను కోల్పోతున్నామని రైతులు తెలిపారు. ఈ భూములే తమ కుటుంబాలకు జీవనాధారం, పిల్లల భవిష్యత్తుకు ఆధారమని పేర్కొంటూ న్యాయమైన పరిహారం లేకుండా భూసేకరణ చేపట్టడం అన్యాయమన్నారు. ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా ఎకరాకు రూ.50 లక్షల పరిహారం ప్రకటించాలని, లేకపోతే భూసేకరణను ఎట్టి పరిస్థితుల్లోనూ ముందుకు సాగనివ్వబోమని హెచ్చరించారు. రాస్తారోకో అనంతరం రైతులు ఇరిగేషన్ ప్రాజెక్టు డీఈకి, చింతపల్లి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. భూమి బాధిత రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు. అధికారులు వినతిపత్రాన్ని స్వీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు.

రైతుల ఆందోళనతో కొద్దిసేపు హైదరాబాద్--నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో నట్వ గిరిధర్, ఎల్లంకి అశోక్, కొలుకులపల్లి కొండల్, ఆకుల శ్రీనివాస్, బి. రాములు, వెంకట్ రెడ్డి, అనిల్, భాస్కర్, వీరయ్య, లింగం, అశోక్ తదితర భూమి బాధిత రైతులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడోత్సవాలు ప్రారంభం

●గడియ గౌరారంలో ఘనంగా ప్రారంభమైన 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు

చింతపల్లి, సెప్టెంబర్ 15
(జనసముద్రం న్యూస్ ప్రతినిధి):





చింతపల్లి మండలంలోని గడియ గౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్) 70వ మండల స్థాయి క్రీడోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల విద్యాశాఖ అధికారి నీరుడు అంజయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జని యాదగిరిరావు, గడియ గౌరారం సర్పంచ్ ఉజ్జని హేమలత నరేందర్ రావు, ఉపసర్పంచ్ ఆదిరాల కృష్ణయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ప్రారంభ కార్యక్రమంలో సరస్వతి మాత చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, జ్యోతి ప్రజ్వలనతో క్రీడోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో సభను అలరించగా, క్రీడా జ్యోతి వెలుగులో పోటీలకు శ్రీకారం చుట్టారు.

మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి వందలాది మంది విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర క్రీడా విభాగాల్లో ఉత్సాహంగా పోటీపడ్డారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు సహకరించిన దాతలను విద్యాశాఖ అధికారులు ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడలు విద్యార్థుల శారీరక దృఢత్వం, మానసిక వికాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. గెలుపు--ఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పద్మాచారి, కృష్ణమ్మ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు సౌజన్య, చంద్రయ్య, పద్మ, తస్లీమ్, రవి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బొజ్జ గణపయ్యను దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు





జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 16

కూకట్పల్లి లో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో కూకట్‌పల్లి వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో కొలువుదీరిన బొజ్జ గణపయ్యను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు దర్శించుకున్నారు. ఉత్సవాల తొలిరోజు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి దివ్యదర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రాజేశ్వరరావు ని ఘనంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు.

అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ కూకట్‌పల్లి వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో గత 51 సంవత్సరాలుగా ఎటువంటి విరామం లేకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఐదు దశాబ్దాలకు పైగా ఒకే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, భక్తి భావాన్ని తరతరాలకు అందిస్తున్న నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలు మాత్రమే కాకుండా, ఐక్యత, సేవా భావం, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే గొప్ప వేదికలని ఆయన పేర్కొన్నారు. నేటి యువత కూకట్‌పల్లి వినాయక భక్త బృందం సభ్యులను ఆదర్శంగా తీసుకుని, వారి ఐక్యత, ఓర్పు, సేవా స్ఫూర్తిని స్ఫూర్తిగా పొందాలని రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ భక్తి, ధర్మం, సేవా మార్గంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలను తొలగించి, సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు ప్రసాదించాలని విఘ్నేశ్వరుడైన శ్రీ బొజ్జ గణపయ్యను ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు.

## సెప్టెంబర్ 26 న 50ఏళ్ళ విమలక్క ప్రస్థానం కార్యక్రమం విజయవంతం చేయండి

జగిత్యాల జిల్లా కళాకారుల ఆధ్వర్యంలో కరపత్రం విడుదల

(జనసముద్రం)
జగిత్యాల, సెప్టెంబర్ 15,



జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ లో సోమవారం జగిత్యాల జిల్లా కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 26న హైదరాబాదులో జరగబోవు అరుణోదయ విమలక్క కార్యక్రమానికి సంబంధించి ఆహ్వాన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యాభై రెండేళ్ల అరుణోదయంలో 50 ఏళ్ళ విమలక్క ప్రస్థానం అనే కార్యక్రమం హైదరాబాదు బాగ్ లింగంపల్లి లోని ఆర్టీసీ కల్యాణ మండపంలో అరుణోదయ నాగన్న ప్రాంగణంలో ఈ నెల 26 నుండి మొదలుకొని 28వ తేదీ వరకు 50 గంటలపాటు నిర్విరామంగా జరగబోతుందని, ఈ ప్రజా కళాజాతరలో భాగస్వామ్యముకై జగిత్యాల జిల్లా నుంచి కళాకారులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రజల జీవితం నుంచి పుట్టిన పాట, ఆట, మాటలకు వేదికగా నిలిచే ఈ 50 గంటల ప్రజా కళా జాతర ప్రజా సంస్కృతి పరిరక్షణకు ఒక ప్రత్యేక కార్యక్రమంగా నిలవనుందని, కళాకారులు, సాహితీవేత్తలు, సాంస్కృతిక కార్యకర్తలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు మల్లిక్ తేజ, ఉపాధ్యక్షులు అభి, గద్దం రమేష్, రాజారాం మోహన్ రెడ్డి,కంచి కిషన్, సతీష్ కుమార్, క్రాంతి, చిరంజీవి శ్రామిక శక్తి తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు నామని లక్ష్మక్క, అరుణోదయ కళాకారిణి తాటికొండ లతక్క తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడిగా పోడేటి శ్రీనివాస్,

జన సముద్రం న్యూస్
మంచిర్యాల జిల్లా ప్రతినిధి
సెప్టెంబర్ 15:



భీమారం మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడిగా భీమారం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ పోడేటి శ్రీనివాస్ ను భీమారం మండల రేషన్ డీలర్లు ఎన్నుకున్నారు, రేషన్ డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడిగా కలగూర తిరుపతి, (బూరుగుపల్లి), ప్రధాన కార్యదర్శిగా దుర్గం జయ కుమార్,(పోలంపల్లి) కోశాధికారిగా ఎడ్ల వీరేష్, (కాజిపల్లి), కోశాధికారి ఆలం సుధాకర్ (మద్దికల్) ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా భీమారం మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు పోడేటి శ్రీనివాస్, మాట్లాడుతూ రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి, రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం, మంచిర్యాల జిల్లా కమిటీ, ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని భీమారం మండలంలో విజయవంతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు

# భారత స్వాతంత్ర్య పోరాట ప్రముఖులులోకమాన్య బాల గంగాధర్ తిలక్

**•భారత ప్రజల ఐక్యత మరియు స్వాతంత్ర్యం కోసం లోకమాన్య తిలక్ ప్రారంభించిన గణపతి నవరాత్రులు గతానికి భిన్నంగా జరుగుతున్నాయా?**

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**






18వ శతాబ్దం నడుస్తున్న రోజులవి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సభలు సమావేశాలు పెట్టకూడదని భారతీయులకు వ్యతిరేకంగా తెల్లదొరల ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. స్వాతంత్ర్య; సాధన కోసం భారతీయులు పోరాటం చేస్తుంటే ఎక్కడ భారతీయులు ఐక్యంగా వచ్చి బ్రిటిష్ ప్రభుత్వాన్ని భారతీయ సమరయోధులు హెచ్చరిస్తుంటే, భారతీయులలో ఐక్యతను చెడగొట్టడానికి బ్రిటిష్ ప్రభుత్వం సభలు సమావేశాలకు వ్యతిరేకంగా కుట్రలు చేసింది తెల్ల దొరల ప్రభుత్వం. బ్రిటిష్ ప్రభుత్వ ఆదేశాలను ఉల్లం ఘించడానికి లోకమాన్య బాల గంగాధర్ తిలక్ ఒక చక్కటి వ్యూహాన్ని రూపొందించారు. భక్తి మార్గానికి చెందిన వరసిద్ధి వినాయక నవరాత్రులను దేశమంతా చేసుకోవాలని తిలక్ మహాశయు డు భారతీయులకు పిలుపునిచ్చాడు. దీంతో భారత దేశంలోని అన్ని ప్రాంతాలలో వినాయక నవరాత్ర ములు ప్రారంభించారు భారతీయులు. దీంతో మతాతీతంగా భారతీయులు గణపతి నవరాత్రులు ప్రారంభించి గణపతి దేవుని పూజతో పాటు, విదేశీ బ్రిటిష్ ప్రభుత్వం మన దేశంలో భారత ప్రజల హక్కుల ను హరిస్తూ మనకు వ్యతిరేకంగా చేస్తున్న నిరంకుశ నియంత పాలన గురించి కూడా ప్రజలకు తెలియజేస్తూ స్వాతంత్ర్య పోరాటాన్ని గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించారు భారతీయ స్వాతంత్ర సమరయోధులు. లోకమాన్య బాలగంగాధర్ తిలక్ స్వాతంత్ర్య పోరాటం కోసం రూపొందించిన గణపతి నవరాత్రుల వ్యూహాన్ని అభినందించిన దేశ ప్రజలు తమ ప్రాంతాలలో కూడా గణపతి నవరాత్రులకు శ్రీకారం చుట్టి భారత స్వాతంత్ర పోరాటాన్ని పరుగులు పెట్టించారు మన స్వాతంత్ర్య సమరయోధులు.

భారత దేశ స్వాతంత్ర్యం కోసం, భక్తితో నూతన వ్యూహంగా ఆనాడు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రారంభించిన గణపతి నవరాత్రులు. ఈనాడు డీజే చప్పు డులు, ఇతర వేళం వెర్రులతో ఏ విధంగా జరుగుతున్నాయో చూస్తుంటే ఇబ్బందులు పడుతున్నారు దేశ ప్రేమికులు.

గణపతి నవరాత్రుల సృష్టికర్త బాల గంగాధర్ తిలక్ లాంటి భారత స్వాతంత్ర్య సమరయోధులకు గుర్తు గా వారి చిత్రపటాలను నవరాత్ర పందుళ్ళలో పెట్టి నేటి యువతకు ఆనాటి స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేయకుండాఊరు పేరు లేని, స్వాతంత్ర్య పోరాటం గురించి ఏమాత్రం తెలియని వాళ్ళ ఫ్లెక్సీలు పెడుతూ గణపతి నవరాత్రులు నిర్వహించడం మన సాంప్రదాయం కాదని దేశ ప్రేమికులు అభిప్రాయపడుతున్నారు. కనీసం నేటి నుండైనా గణపతి నవరాత్రి ఉత్సవాల శిబిరాల వద్ద దేశ స్వాతంత్ర సమరయోధుల గురించి, మన దేశ అభివృద్ధి గురించి, వీడియోలు రూపొందించి నేటి యువతరానికి తెలిసే విధంగా మండపాల వద్ద ప్రదర్శించినట్లయితే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. సర్వేజనా సుఖినోభవంతు.

# వినాయక చవితి శుభసందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న దొడ్ల వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 16**

కూకట్పల్లి పరిధిలో ఎల్లమ్మబండ వినాయక భక్త బృందం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో నిర్వహించిన వినాయక చవితి పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అదేవిధంగా వినాయక చవితికి ప్రతి సంవత్సరం ఇరువైఒక్క కేజీల లడ్డును ఎల్లమ్మబండ వినాయక భక్త బృందం వారికి అందిస్తున్న ఎం.డి ఖలీల్ ను శాలువాతో సన్మానించి గౌరవించడం జరిగింది. కులమతాలకు అతీతంగా ప్రతి సంవత్సరం వినాయకుని లడ్డు ప్రసాదాన్ని అందిస్తున్న ముస్లిం సోదరుడైన ఖలీల్ ను వెంకటేష్ గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో



శశిధర్ పట్వారీ, చిన్నోళ్ల శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, సంపత్, కటిక రవి, దుర్గేశ్, భవాని, శ్రీకాంత్, యాకయ్య, కృష్ణ, పృథ్వీ, రాము, రవీందర్, వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ కమిటీ లింగగిరి రోడ్డు కూరగాయల మార్కెట్

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 16 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ రిపోర్టర్ అలవాల రవి**

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని హుజూర్ నగర్ కూరగాయల మార్కెట్ బజార్లో ఏర్పాటు చేసిన గణపతి మండపాలలో విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించార కాలనీవాసులు నిర్వహించిన విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొని రేపాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ...

నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. బొజ్జ గణపయ్య కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అలాగే, కాలనీవాసులు,నగర ప్రజలు ప్రతి ఏటా ఐక్యమత్యంతో,ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఈ ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు...

అలాగే మట్టి వినాయక విగ్రహాలనే పూజించి పర్యావరణాన్ని కాపాడాలని
కోరారు
భక్తులందరూ పండుగను భక్తిశ్రద్ధలతో,ఆనందోత్సాహాల





మధ్య, సోదరభావంతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు ...

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వేపాల వెంకటేశ్వర్లు కందికొండ నరసింహారావు సిహెచ్ సుధాకర్ కే పరమేష్ నీరుమళ్ళ నరసింహారావు సతీష్ మధు సిహెచ్ సంబయ రవి బండారు పసుమర్తి కోటేశ్వరరావు

# ఘనంగా ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు

**జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 15: (కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగాను ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. వినాయక చతుర్థి పర్వదినం పురస్కరించుకుని మండలంలోనిక గ్రామాల్లో ప్రజలు పండుగ వాతావరణం లో ఉత్సవాన్ని నిర్వహించారు. ఇండ్లలో మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజాదికాలు గావించారు. సోమవారం రోజు అట్లతద్ది, కుడుముల తదియ పేర్లతో ప్రసిద్ధమైన హరితాల గౌరీ వ్రతం కూడా రావడంతో పలువురు అమ్మవారిని పూజించి ముత్తయిదువలను పేరంటానికి పిలిచి వాయనం సమర్పించారు. అలాగే గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలో మండపాలని నిర్మించి సర్వాంగ



సుందరంగా తీర్చిదిద్దారు. వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. ఉదయం వర్షం కొరవడంతో ఏర్పాట్లకు ఇబ్బందులు ఎదురై రాత్రి 11 గంటల వరకు విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమము కొనసాగుతూనే కనిపించినది. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల ఆవాస పాఠశాలలో విగ్రహాన్ని ప్రతిష్టించి నవరాత్రి



ఉత్సవాలను ప్రారంభించారు. మండలంలోని కోహెడ తీగలకుంటపల్లి శ్రీరాములపల్లి తంగళ్ళపల్లి రామచంద్రాపురం బస్వాపూర్ శనిగరం తదితర గ్రామాల్లో వైభవంగా ఉత్సవాలు ప్రారంభం కాగా భక్తులు వినాయక భజనలు పూజల్లో నిమగ్నులయ్యారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం ఏర్పడింది.

# నీట్‌లో విజయబావుటా ఎగురవేసిన నివేదన్

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 15**

పినపాక మండలం ,బయ్యారం గ్రామానికి చెందిన ప్రముఖ రిపోర్టర్ శ్రీరామ్ బృహస్పతి కుమారుడు నివేదన్ నీట్ ఆల్ ఇండియా ర్యాంకులో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ సీటు సాధించాడు. నీట్‌లో ప్రతిభ ఆధారంగా మహేశ్వరం మెడికల్ కాలేజీ, పటాన్‌చెరువులో ఎంబీబీఎస్ సీటుకు ఎంపికయ్యాడు. చిన్నప్పటి నుంచే చదువుపై ఆసక్తి, పట్టుదలతో కృషి చేసిన నివేదన్ జాతీయ స్థాయి వైద్య ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బయ్యారం గ్రామానికి చెందిన విద్యార్థి నీట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వైద్య విద్యలో ప్రవేశం పొందడం గ్రామానికి గర్వకారణమని పలువురు అభినందించారు. భవిష్యత్తులో వైద్య రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. నివేదన్



విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహం, అతని నిరంతర శ్రమే ప్రధాన కారణమని కుటుంబ సభ్యులు తెలిపారు.

# హామీలు అమలు చెయ్యాలి

**•మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు**

**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, సెప్టెంబర్ 15,**

పోలవరం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు ఆదేశాల మేరకు ఈరోజు కొయ్యలగూడెం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి చిటికి న శ్రీనివాస్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రకారం బీసీలకు ఎస్సీలకు ఎస్టీలకు 50 సంవత్సరాలకు పెన్షన్ ఇస్తానన్న మాట



నిలబెట్టుకోవాలని కొయ్యలగూడెం లో జరిగిన మీడియా సమావేశంలో చిటికిన శ్రీనివాస్ అన్నారు ఈ కార్యక్రమము ముఖ్య అతిథి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పార్లమెంట్ సెక్రటరీ మంతెన సోమరాజు, జిల్లా అధికార ప్రతినిధి దాసర విష్ణు, జిల్లా కార్యదర్శి గొడ్డటి నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మలపల్లి గంగరాజు, కొయ్యలగూడెం ఎంపీపీ గంజిమాల రామారావు. కొయ్యలగూడెం మండలం బీసీ సెల్ అధ్యక్షుడు మారిశెట్టి శ్రీనివాస్ కొయ్యలగూడెం టౌన్ వైస్ ప్రెసిడెంట్ లు పూలపల్లి రవికుమార్ చిటికె నాగర్జున మాజీ వార్డ్ మెంబర్ గోలిశెట్టి ప్రసాదు కొయ్యలగూడెం మండలం ప్రధాన కార్యదర్శి దుర్గరాజు మండల యూత్ సెక్రటరీ జినిగి కిషోర్ మండల క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కడిమి నవీన్ కుమార్ , కట్ట రాంబాబు, పార్టీ సీనియర్ కార్యకర్త నిక్కర నాగేశ్వరరావు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటికెన స్వామి. మండల వాణిజ్య విభాగం. కార్యదర్శి కొత్త అయ్యప్ప, పల్లంట్ల శ్రీనివాస్ తొండ రాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 70వ మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు : ఎంఈఓ అమరం నాగయ్య.

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 15.**

పినపాక మండల స్థాయి పాఠశాలల 70వ క్రీడా పోటీలు -- 2026--27 ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేశారు. ఈ పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జానంపేటలో జరగనున్నాయని మండల విద్యాధికారి కొమరం నాగయ్య తెలిపారు. సెప్టెంబర్ 16న బాలురకు, 17న బాలికలకు పోటీలు నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులు ఉదయం 9 గంటలలోపు వేదికకు హాజరు కావాలని సూచించారు. అండర్-17 విభాగంలో 01-01-2010 తర్వాత జన్మించినవారు, కబడ్డీకి 55 కిలోల లోపు బరువు ఉండాలని, అండర్-14 లో 01-01-2013 తర్వాత జన్మించి 48 కిలోల లోపు ఉండాలని నిబంధన విధించారు. పోటీలకు వచ్చే ప్రతి విద్యార్థి ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకురావాలి. భోజన వసతి లేనందున లంచ్ బాక్స్,



తాగునీరు వెంట తెచ్చుకోవాలని నిర్వాహకులు తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఈనెల 29వ తేదీన తిరిగి వస్తాము



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, సెప్టెంబర్ 15;**

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ ) పల్నాడు జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం నరసరావుపేట లేబర్ కమిషనర్ కార్యాలయంలో విద్యుత్ కార్మికులకు గత ఒప్పందం ప్రకారం 2021 నుంచి 2025 ఇస్తామన్న పెయిడ్ హాలిడేస్ ఇవ్వాలని, కార్మిక



చట్టాల ప్రకారం కార్మికులకు ఇవ్వవలసిన లివ్ విత్ వేజెస్ (వేతనం తో కూడిన సెలవులు ) మంజూరు చేయాలని, ఇటీవల అక్రమంగా నరసరావుపేట డివిజన్ పరిధిలో తొలగించిన కార్మికులకు వారు పని చేసిన కాలంలో వారికి న్యాయంగా ఇవ్వవలసిన పెయిడ్ హాలిడేస్,పిఆర్సి ఏరియర్స్ ఇవ్వాలని, తొలగించిన వారికి తిరిగి వారి ఉద్యోగాలు ఇవ్వాలని, లేబర్ కమిషనర్ ఎస్కే సుభాని సమక్షంలో అడగడం జరిగింది. దానికి డిపార్ట్మెంట్ తరపున డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ యల్లమంద హాజరయ్యారు. వారు సావదానంగా ఉన్నతాధికారులకి నివేదికలు ఇచ్చి, పూర్తి సమాచారం తో ఈనెల 29వ తారీఖున వస్తాము అని వాయిదా అడిగారు. లేబర్ కమిషనర్ ఐన ఎస్కే సుభాని మాట్లాడుతూ.. కార్మిక చట్టాల ప్రకారం కార్మికులకు రావలసినవి వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ ) పల్నాడు జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కార్మికులకు న్యాయం జగేంతవరకు యూనియన్ అండగా ఉంటుందని ఏ పోరాటాల కైనా సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. ఈ జాయింట్ మీటింగ్లో తొలగించబడిన కార్మికుల తరుపున రవి నాయక్ పాల్గొన్నారు.

# యర్రబాలెం లో ఏర్పాటు చేసిన భారీ గణేషుడి విగ్రహం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 15;**

వినాయక చవితి పండుగ సందర్భంగా వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో టిడిపి నాయకులు అలవాల రామారావు ఆధ్వర్యంలో రజక కాలనీ లో భారీ గణేషుడి విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లైటింగ్ వెలుగు లతో అలంకరించారు. ప్రతి రోజూ గణేష్ పాటలతో, పూజలతో ఆ ప్రాంగణమంతా



మారుమోగుతోంది. ఆ గణేషుడి కి నిత్యం పూజలు నిర్వహిస్తున్నారు.

# నేడు మంత్రి నారా లోకేష్ నెల్లూరు జిల్లా పర్యటన

**నెల్లూరు, సెప్టెంబరు 15, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 7.30 గంటలకు తిరుమల నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి ఉదయం 10 గంటలకు నెల్లూరు నగరంలోని లక్ష్మీసాయి నగర్, స్టోన్‌హౌస్‌పేటలోని ఆర్ఎస్ఆర్ హైస్కూల్‌కు చేరుకుంటారు. అక్కడ పునరుద్ధరించిన ఆర్ఎస్ఆర్ హైస్కూల్‌ను ప్రారంభిస్తారు. అనంతరం ఉదయం 10.45 గంటలకు బయలుదేరి 11 గంటలకు ములాపేట, శాంతినగర్‌లోని డీఎస్ఆర్ స్కూల్‌కు చేరుకుని పునరుద్ధరించిన పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తారు. అనంతరం ఉదయం 11.45 గంటలకు నెల్లూరు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు కోవూరు మండలం చిన్నపడుగుపాడు గ్రామానికి చేరుకుంటారు. అక్కడ పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు ఏర్పాటు చేసే స్వాగత కార్యక్రమంలో పాల్గొని, దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం 1.15 గంటలకు చిన్నపడుగుపాడు నుంచి బయలుదేరి 1.25 గంటలకు కోవూరులోని ఉషోదయ డెయిలీ పార్లర్‌కు చేరుకుంటారు. అక్కడ పార్టీ శ్రేణులతో సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు కోవూరు నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి రాత్రి 8.30 గంటలకు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి గ్రామంలోని తన నివాసానికి చేరుకుంటారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆ ప్రకటనలో తెలిపారు.

# 108 అంబులెన్స్‌లో కవలలకు జన్మనిచ్చిన గర్భిణి

## మాచర్లనరసరావుపేట మార్గమధ్యంలో ఘటన

**కాకతీయ న్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 15.**



మాచర్ల నుంచి నరసరావుపేటకు తరలిస్తుండగా ఓ గర్భిణి మార్గమధ్యంలో 108 అంబులెన్స్‌లోనే కవలలకు జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళితే... పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామానికి చెందిన 19 ఏళ్ల అనురాధకు ఇది తొలి కాన్పు. కవలలు ఉన్నట్లు గుర్తించిన మాచర్ల ప్రభుత్వ వైద్యులు మెరుగైన వైద్యం కోసం ఆమెను నరసరావుపేటకు రిఫర్ చేశారు. 108 అంబులెన్స్‌లో గర్భిణిని నరసరావుపేటకు తరలిస్తుండగా పాల్వాయి సమీపంలో ఆమెకు ప్రసవ నొప్పులు రావడంతో అంబులెన్స్‌లోనే తొలి మగ శిశువుకు జన్మనిచ్చింది. అనంతరం గురజాల సమీపంలో మరోసారి ప్రసవ నొప్పులు రావడంతో ఈ ఎమ్ టి హుస్సేనమ్మ చాకచక్యంగా వ్యవహరించి అంబులెన్స్‌లోనే రెండో మగ శిశువు ప్రసవాన్ని సురక్షితంగా నిర్వహించారు.
ప్రసవం అనంతరం తల్లి, ఇద్దరు కవల శిశువులకు 108 సిబ్బంది ఆక్సిజన్, ఫ్లూయిడ్స్ అందిస్తూ ప్రాథమిక వైద్యం అందించారు. అనంతరం తల్లి, ఇద్దరు శిశువులను నరసరావుపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం తల్లి, కవల శిశువులు వైద్యుల పర్యవేక్షణలో ఉన్నట్లు తెలిపారు. అత్యవసర సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి తల్లి, ఇద్దరు శిశువులకు సురక్షితంగా ప్రసవం నిర్వహించిన 108 ఈఎమ్ టి హుస్సేనమ్మతో పాటు సిబ్బందిని కుటుంబ సభ్యులు అభినందించారు.

# గణేష్ ఘాట్ వద్ద కంచి కామకోటి పీఠం నాదస్వర కళాకారుల అద్భుత కచేరీ

## కంచి కామకోటి పీఠం ఆస్థాన నాదస్వర విద్వాంసుల మంగళవాయిద్యాలతో ఆధ్యాత్మిక శోభ



**- నాదస్వర కచేరీని వీక్షించి కళాకారులను ఘనంగా**

**సత్కరించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

**నెల్లూరు, సెప్టెంబర్ 15, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు ఇరుగాలమ్మ గుడి సమీపంలోని గణేష్ ఘాట్ వద్ద నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా కంచి కామకోటి పీఠం ఆస్థాన నాదస్వర విద్వాంసులైన బ్రహ్మశ్రీ టి.కె.ఆర్. అయ్యప్పన్, టి.కె.ఆర్. మీనాక్షి సుందరం ఆధ్వర్యంలో నిర్వహించిన అద్భుతమైన నాదస్వర కచేరీ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.
ప్రముఖ నాదస్వర కళాకారులు తమ అద్భుతమైన సంగీత ప్రతిభతో ఆలపించిన మంగళవాయిద్యాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. నాదస్వర మంగళవాయిద్యాల నాదంతో గణేష్ ఘాట్ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ అద్భుతమైన నాదస్వర కచేరీని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు వీక్షించి కళాకారులను అభినందించారు. అనంతరం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నాదస్వర కళాకారులను ఘనంగా సత్కరించి, వారి సంగీత సేవలను ప్రశంసించారు. కళాకారులకు ఘనంగా సన్మానం నిర్వహించడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు. నాదస్వర కచేరీ భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది.
ఈ కార్యక్రమంలో స్వర్ణ భారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్, విక్రమ సింహపురి e×గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# దేవత్‌పల్లిలో ఎస్.ఐ.ఆర్ రెండో దశ విచారణ.. ఆధారాలతో హాజరైన ఓటర్లు

**జన సముద్రం న్యూస్ । నాంపల్లి । నల్లగొండ । దేవత్‌పల్లి**
**సెప్టెంబర్ 15 2026:**



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం రెండో దశలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లకు మంగళవారం దేవత్‌పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నోటీసులు అందుకున్న ఓటర్లు హాజరై తమ ఓటు హక్కుకు సంబంధించిన సరైన ఆధారాలను అధికారుల సమక్షంలో సమర్పించారు. అధికారులు అందజేసిన పత్రాలను పరిశీలించి ఓటర్ల వివరాల ధ్రువీకరణ ప్రక్రియను చేపట్టారు. మండల అభివృద్ధి అధికారి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షకుల సమక్షంలో విచారణ ప్రక్రియ కొనసాగింది. తమ ఓటుకు సంబంధించిన ఆధారాలను సమర్పించిన అనంతరం ఓటర్ల వివరాల నమోదు ప్రక్రియలో భాగంగా వారి ఛాయాచిత్రాలను కూడా సేకరించారు. ఓటర్ల జాబితాలో తమ వివరాలు సక్రమంగా ఉండేలా చూసుకోవడంతో పాటు ఓటు హక్కుకు సంబంధించిన ఆధారాలను సమర్పించేందుకు నోటీసులు అందుకున్న వారు విచారణకు హాజరయ్యారు. అధికారుల పర్యవేక్షణలో దేవత్‌పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ ప్రక్రియ కొనసాగింది. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షకులు గ్రామపంచాయతీ సర్పంచ్ ముదిగొండ ఏసు ఉపసర్పంచ్ జక్కుల సత్యనారాయణ బూత్ స్థాయి అధికారి లలిత గ్రామ ప్రజలు వివిధ నాయకులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాల్లో పాల్గొని, సందడి చేసిన

## కజ్జం సైదయ్య, కంభంపాటి అనిల్ కుమార్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 15;**





మాచర్ల పట్టణంలోని వివిధ వార్డుల్లో నిర్వహించిన వినాయక ఉత్సవాల్లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య , టీడీపీ యువ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ పాల్గొని, శ్రీ వినాయక స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక స్వామి ఆశీస్సులతో మాచర్ల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్షరమే ఆయుధం ప్రజా సమస్యల పట్ల కదులుతున్న కలం

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**
**సెప్టెంబర్ 15**





రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో మంగళవారం రోజున ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంజ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది గత మూడు సంవత్సరాలుగా ప్రెస్ క్లబ్ క్రమశిక్షణతో ప్రజా సమస్యల పట్ల వారి సమస్యలను అధికారులకు ప్రభుత్వానికి తెలిసే విధంగా వార్తలు రాస్తూ కలం యోధులు కలం కదుపుతున్నారు కానీ కొందరు పాత్రికేయులు ఎల్లో జర్నలిజం చేస్తూ పత్రిక సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని సంపత్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు పదవులు శాశ్వతం కాదు ప్రజా సమస్యల పట్ల స్పందించాలని నిజాలను నిర్భయంగా రాయాలని ప్రెస్ క్లబ్ సభ్యులకు వివరించారు అదేవిధంగా మాదకద్రవ్యాల పట్ల యువత చెడు మార్గంలో వెళుతున్న రని వారిని మార్చడానికి మంచి కథనాలు రాయాలని ప్రెస్ క్లబ్ సభ్యులకు తెలియజేశారు చిన్నా పెద్ద పత్రిక అంటూ విడదీస్తూ కొందరు పదవుల కోసం ఆశిస్తున్న వారికి ప్రజా సమస్యల పట్ల అవగాహన లేదని ఆయన అన్నారు నాయకులు అధికారులను ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అలాంటి వారిని క్షమించేది లేదని అన్నారు కొందరు పాత్రికేయ మిత్రులు ఆత్మ విమర్శన చేసుకోవాలని ఆర్ ఎన్ ఐ సర్టిఫికెట్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి పత్రికలో వర్కింగ్ జర్నలిస్టుగా చేస్తున్న ప్రతివారు జర్నలిస్టులే అని గుర్తుంచుకోవాలని అన్నారు అధికారులు వర్కింగ్ జర్నలిస్టులను వారు పని చేస్తున్నటువంటి పత్రిక ఐడి కార్డులు మాత్రమే చూడాలని అక్రిడేషన్ ప్రామాణికం కాదని తెలిపారు అక్రిడేషన్ ప్రభుత్వ రాయితీలకు మాత్రమే అని గుర్తుంచుకోవాలని ప్రతి అధికారులకు తెలియజేశారు ఇలాంటి తప్పుడు సమాచారాన్ని చేరవేస్తున్న కొందరి పైన ముఖ్యమంత్రితో మాట్లాడడానికి ఈ మాసంలో సమయము తీసుకున్నామని ఇట్టి సమస్యలపై చర్చించే విధంగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలవడానికి సిద్ధంగా ఉన్నామని సమయం ఇచ్చిన ముఖ్యమంత్రి కి ఈ సందర్భంగా సంపత్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో పోతుల గాంధీ, రెడ్డి మల్ల సత్యనారాయణ, జనగామ రమేష్ ఏర్పుల నారాయణ సుధమల్ల తిరుపతి, మా రేపు భూశంకర్ పుల్లూరి సత్యం మాదాసుదేవరాజ్ రెడ్డి మల్ల నరసయ్య, పండుగబాబు తదితర సభ్యులు పాల్గొన్నారు

# గణేష్ ఘాట్ వద్ద కోలాహలంగా వినాయక చవితి సంబరాలు

**- గణేష్ మండపాన్ని ప్రారంభించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**
**- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, డాక్టర్ పొంగూరు నారాయణ, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**
**- భక్తులతో మమేకమై నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రులు, ఎమ్మెల్యేలు**
**- దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అలరించిన కూచిపూడి కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు**

**నెల్లూరు, సెప్టెంబర్ 15. జన సముద్రం జిల్లా ప్రతినిధి.**



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నెల్లూరు నగరంలోని ఇరుగాలమ్మ గుడి సమీపంలోని గణేష్ ఘాట్ వద్ద సోమవారం వినాయక చవితి సంబరాలు కోలాహలంగా జరిగాయి. సోమవారం సాయంత్రం నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, స్వర్ణ భారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
గణేష్ ఘాటు వద్ద వినాయక మండపం ఏర్పాటుకు, ఘాట్ నిర్మాణానికి వేమిరెడ్డి దంపతులు, స్వర్ణ భారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దీప వెంకట్ సహాయ సహకారాలు అందించారు.
వినాయక మండపంలోని గణనాథుని వద్ద మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలకు కోటంరెడ్డి సోదరులు అపూర్వ స్వాగతం పలికారు.
భక్తులతో మమేకమై నిమజ్జన ఏర్పాట్లపై ఆరా
నెల్లూరు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి తమ ఇళ్లలో పూజించుకున్న గణనాథుని విగ్రహాలను భక్తులు భక్తిశ్రద్ధలతో గణేష్ ఘాట్‌కు తీసుకువచ్చి నిమజ్జనం చేశారు. దీంతో ఇరుగాలమ్మ గణేష్ ఘాట్ ప్రాంగణం భక్తజన సందోహంతో కోలాహలంగా మారింది.
ఈ సందర్భంగా మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, డాక్టర్ పొంగూరు నారాయణ, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి భక్తులతో మమేకమై నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఘాట్ వద్ద భక్తులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి, ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఘాట్ వద్ద ఏర్పాట్ల పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.
దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అలరించిన కూచిపూడి కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు
దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కృష్ణా జిల్లా కూచిపూడి నుంచి విచ్చేసిన కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి.
ఆంధ్రప్రదేశ్ చరిత్ర, అమరావతి రాజధాని గొప్పతనాన్ని తెలియజేస్తూ కళాకారులు ప్రదర్శించిన ప్రత్యేక నృత్య కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కళాకారుల నృత్య ప్రదర్శనలను మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు వీక్షించి అభినందించారు. అనంతరం కళాకారులను ప్రజాప్రతినిధులు సత్కరించారు.
భక్తులకు ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు
భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఘాట్ పరిసరాల్లో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంచినీటి స్టాల్స్ ఏర్పాటు చేశారు. భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు.
ఇరుగాలమ్మ గుడి కూడలి వద్ద ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొనేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.
కార్యక్రమంలో విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రొంపిచర్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి..

## రైతులను, వ్యవసాయ కార్మికులను, కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, రొంపిచర్ల మండలం, సెప్టెంబర్ 15;**







పలనాడు జిల్లాలోని రొంపిచర్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను, వ్యవసాయ కార్మికులను, కౌలు రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరిగోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రొంపిచర్ల మండల కేంద్రంలోని కట్ట సెంటర్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన జరిపి, అనంతరం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ.. పల్నాడు జిల్లాలో అతి తక్కువ వర్షపాతం, మరియు అతి తక్కువగా సాగుచేసిన రొంపిచర్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, మండలంలోని అనేక మంది పేద రైతుల భూములను నిషేధిత భూముల జాబితాలో చేర్చి వారికి ఏ రకమైన ప్రభుత్వ సౌకర్యాలు అందకుండా చేయడం సరైనది కాదన్నారు. అదేవిధంగా రీ సర్వేలో రైతుల ఎదుర్కొనే సమస్యల పట్ల అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని కావున వెంటనే సమస్యలు మొత్తం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెద్ద, పెద్ద పారిశ్రామికవేత్తలకు వేల కోట్ల రూపాయల రుణాలు రద్దు చేస్తున్న ప్రభుత్వం సన్నా చిన్నకారు రైతుల పంట రుణాలు మొత్తాన్ని కూడా రద్దుచేసి ఆదుకోవాలని, పశువులకు పశుగ్రాసాన్ని అందించాలని డిమాండ్ చేశారు.
సిఐటియు మండల కార్యదర్శి సరికొండ వెంకటేశ్వరరాజు మాట్లాడుతూ.. నిత్యావసర ధరలు ఆకాశానికి అంటుతున్న ఈ సమయంలో చౌక డిపోల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను ప్రజలకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులు నిజమైన పేదలకు కల్పించాలని అదేవిధంగా దీనిలో జరిగే అవకతవకలు అరికట్టాలనిడిమాండ్ చేశారు. రొంపిచర్ల మండల కేంద్రంలో చెరువుల నీరు గ్రామానికి తరలించే దాంట్లో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని అన్నారు.
కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు కామినేని రామారావు మాట్లాడుతూ.. మండలంలో కౌలు రైతులకు ఎటువంటి గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదని, వారికి ఏ రకమైనటువంటి సౌకర్యాలు ప్రభుత్వం నుంచి రావడంలేదని ఇప్పటికైనా కరువు పరిస్థితులు దృష్ట్యా కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేసి ఒకే విడతలో 20,000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న రైతులందరికీ సిసి ఆర్ సి కార్డులు ఇచ్చి గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయే రబీ సీజన్ కైనా విత్తనాలు సబ్సిడీపై అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు బండారుపల్లి నాగేశ్వరరావు, అంజిరెడ్డి, బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ ల పిల్లలకు ప్రత్యేక పింఛన్ సదుపాయం కల్పించాలని గవర్నర్ కు వినతిపత్రం పంపిన అమరావతి పార్టీ నాయకులు


జై అమరావతి..! సమాజమే మా లక్ష్యం..! జై జవాన్..!!
అమరావతి పార్టీ
DEGALA SAIDA RAJU
Founder President
AMARAVATI PARTY
9010201137
8919018531
తేది: 15/09/2026

To The Hon'ble Governor of Andhra Pradesh,
Raj Bhavan, Vijayawada.

Subject: Request to provide special pension and include in disability quota for SC, ST children suffering from congenital diabetes and other severe health issues.

Respected Sir,

Greetings from Amaravati Party.

Children belonging to SC, ST communities are facing hardships due to congenital diabetes and other severe health problems since birth. Their families are economically backward and unable to bear medical expenses.

Therefore, we request the Government to identify such distressed children and, based on medical certification, include them in the disability quota and provide them pension and other welfare benefits. Especially every eligible SC, ST child should get benefits without fail.

If immediate discussions are not held, many more children will be at risk. Hence we humbly request to examine the matter with utmost priority.

Thanking you,
Yours faithfully,

PRESIDENT
AMARAVATI PARTY

DEGALA SAIDA RAJU
Founder President,
Amaravati Party
Cell: 9010201137

గవర్నర్ కు పంపించిన వినతిపత్రం



దేగల సైదరాజు, నవులూరి శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 15;**
ఏపీ లోని ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన కొంతమంది చిన్నారులు పుట్టుకతోనే మధుమేహం (షుగర్) మరియు ఇతర తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడినవిగా ఉండటంతో వైద్య ఖర్చులు భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అందువల్ల అటువంటి అర్హులైన చిన్నారులను ప్రభుత్వం గుర్తించి ఈ సదుపాయాలు తప్పనిసరిగా అందేవిధంగా ప్రభుత్వాన్ని ఆదేశించాలని ఏపీ గవర్నర్ ను ప్రార్థిస్తున్నట్లు అమరావతి పార్టీ నాయకులు వినతిపత్రం లో కోరారు.

# వినాయకుడి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న కొమెర దుర్గారావు





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 15;**
మాచర్ల పట్టణంలో నిర్వహించిన వినాయకుడి పూజా కార్యక్రమాల్లో మాచర్ల పట్టణ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్, క్లస్టర్ 3 కొమెర దుర్గారావు పాల్గొని కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేటి వాసు మరియు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రజల బాధ్యత భూమేష్ గౌడ్

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అక్కపెల్లి గ్రామానికి చెందిన చెట్కూరి భూమేష్ గౌడ్ గత 20 ఏళ్లుగా మట్టి గణపతి విగ్రహాలను తయారు చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ వల్ల కాలుష్యం తగ్గించవచ్చుఅని భూమేష్ తనకున్న కళా నైపుణ్యంతో ప్రతి ఏడాది వినాయక విగ్రహాలను స్వయంగా తయారు చేస్తూ పర్యావరణహిత పూజకు ప్రోత్సహిస్తున్నారు.గత 20 ఏండ్లుగా తాను మట్టి వినాయక విగ్రహాలు తయారు చేస్తూ ఈ ఏడాది వినాయక చవితి సందర్భంగా గ్రామంలోని సుమారు 30 కుటుంబాలకు మట్టి గణపతి విగ్రహాలను తయారు చేసి అందించారు. 15రోజులు గా కష్ట పడి హనుమాన్ దేవాలయం లో పూజకు వినాయకున్ని పెట్టడానికి



కృషిచేసారు ఇలా మట్టి గణపతులను పూజించడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించాలని భూమేష్ గౌడ్ కోరారు

# కందుకూరు పీహెచ్‌సీలో డాక్టర్ హుమెరా సుల్తానా ప్రత్యేక శ్రద్ధ

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి శ్రీకాంత్ గుప్తా (సెప్టెంబర్ 15)**
కందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు వైద్య సేవలు అందించడంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హుమెరా సుల్తానా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. గర్భిణీల ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తూ అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంపై తగిన సూచనలు ఇస్తున్నారు. పీహెచ్‌సీలో గర్భిణీలకు అందుతున్న సేవలను పరిశీలిస్తే ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా వైద్య సిబ్బంది సేవలు అందిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా గర్భిణీలకు క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించడం, ఆరోగ్య సమస్యలను గుర్తించి తగిన సూచనలుఇవ్వడంఅభినందనీయమనికందుకూరుప్రజలుపేర్కొంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందితే పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, కందుకూరు పీహెచ్‌సీలో కొనసాగుతున్నసేవలుఅందుకుఉదాహరణగానిలుస్తున్నాయనిస్థానికులుఅభిప్రాయపడుతున్నారు.






# ఆ గణపతి ఆశీస్సులు జిల్లా ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి: షరిణి పొంగూరు



- నెల్లూరులో శోభాయమానంగా గణేష్ చతుర్థి వేడుకలు పాల్గొన్న పొంగూరు షరిణి
- గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి నారాయణ కుమార్తె షరిణి
- ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించా: షరిణి పొంగూరు

**నెల్లూరు, సెప్టెంబర్ 15, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
నెల్లూరు నగరంలో వినాయక చవితి వేడుకలు అత్యంత వైభవంగా సాగుతున్న సందర్భంగా, రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె షరిణి పొంగూరు నగరంలోని 16వ డివిజన్ (జగదీష్ నగర్), 8వ డివిజన్ (నజీర్ తోట, ముకుంద పురం), 10వ డివిజన్ (బాబు గిరిజన కాలనీ, ఉస్మాన్ సాహెబ్ పేట), 4వ డివిజన్ (శ్రీనివాస నగర్), మరియు 47వ డివిజన్ (కుక్కలగుంట మహాలక్ష్మి అమ్మవారి గుడి ప్రాంగణం) లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక అర్చనాదులు నిర్వహించారు; ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, మండప నిర్వాహకులు, టిడిపి శ్రేణులు భారీ స్థాయిలో బాణాసంచా పేల్చి నినాదాలతో ఆమెకు ఘనంగా నీరాజనాలు పలకగా, అనంతరం షరిణి మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆ గణపయ్య దివ్య ఆశీస్సులతో నెల్లూరు ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

# వర్షాకాలంలోనూ భగభగ మండుతున్న భానుడు - తాళలేకపోతున్న జనం.

- కుందుర్పిలో 33 .డిగ్రీల వేడితో బానుడు మండుతున్న వైనం.
- మేఘాలు మధ్యన భానుడు దాగుడు మూతలు.
- వర్షాకాలంలో భానుడి భగభగ దేనికి సంకేతం.?.
- ఉక్కు పోతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న జనం.
- ఇది గ్లోబల్ వార్మింగ్ ప్రభావమే అని అంటున్న.
-వాతావరణ నిపుణులు.
- వేసవిని మించిన వర్ష కాలపు ఎండలుతో కనుమరుగవుతున్నాయా వర్షాలు.?.
- పగటిపూట బయటకు రావాలంటే జనంకు భయం.
- ఆందోళనలో అన్నదాతలు



**కుందుర్పి సెప్టెంబర్ 15 (జన సముద్రం న్యూస్) :**
వర్షాకాలంలో కురవాల్సిన వర్షాలు కనుమరుగై వేసవిని తలపించేలా బానుడు భగభగ మండుతున్నారు. బానుడు భగ భగతో వర్షాకాలంలో కూడా ఎండ వేడిమి తాళలేక పోతున్నామని మండి పోతున్నమని జనులు బహిరంగంగా చర్చించు కొంటున్నారు, దింతో జనులు తీవ్రెక్కట్లో ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రమైన కుందుర్పిలో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో విలేకరి కెమెరా కంటికి ఉద్ధృతంగా కనిపించే బానుడు దృశ్యం చిక్కింది.కాగా 33 డిగ్రీల వేడిమిని భానుడు ప్రతాపం చూపినాడు. వర్షాకాలంలో ఎండ తీవ్రత నెలకొనడం ఇది చాలా ఆశ్చర్యంగా ఉందని కుందుర్పి ప్రజలు అంటున్నారు. "వేసవిలో కూడా ఇంత ఎండ లేదు,అలా వర్షాకాలంలో ఎండ మండిపోతుంది, బయటకు రావాలంటేనే భయంగా ఉంది" అని మహిళలు, రైతులు , జనులు జర్నలిస్ట్ తో వాపోతున్నారు. మధ్యాహ్నం వేళ రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. భానుడు భగభగలు నానాటికి పెరిగిపోవడంతో దేనికి సంకేతం? అని బహిరంగంగా చర్చించుకోవడం కోస మెరుపు. తద్వారా వర్షాకాలంలో ఎండల అధికం కావడంతో వర్షాలు కనుమరుగవుతున్నాయా? అని రైతులలో సందేహాలు నెలకొన్నాయి. ఉష్ణోగ్రత 35-36 డిగ్రీలు ఉన్నా, ఉక్కపోతకు 38 డిగ్రీలుగా అనిపిస్తుందని ప్రజలు చెబుతున్నారు. సాధారణంగా ఏడాదిలో ఆగస్టు, సెప్టెంబర్ నెలలో జోరు వర్షాలు కురియాలసి ఉండగా, ఈ ఏడాది మాత్రం భారీ ఎండలు నమోదు అవుతున్నాయి. ఇలాంటి పరిస్థితిని గత ఆరు దశాబ్దాల కాలంలో తాము ఎన్నడు చూడలేదని వృద్ధులు, రైతులు , మేధావులు చెబుతుండటం గమనార్హం. ఇది వాతావరణం మార్పు సంకేతమా ?అని అనుమానాలు రైతులలో వ్యక్తం అవుతున్నాయి. దీనికి కారణాలు ఋతుచక్రంలో మార్పు; వర్షాకాలం ఆలస్యం కావడం, ఎల్ నీనో ప్రభావం, అడవులు నరకడం: చెట్లు లేకపోవడంతో భూమితాపం వేడెక్కడం, భూగర్భ జలాలు అడగంటడం: తేమశాతం భూమిలో తగ్గిపోవడం అన్నదాతలు ఆందోళనలో ఉన్నారు. వర్షాలు లేకపోతే వేరుశనగ, కంది ,పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. మేఘాల మధ్యలో నుంచి భానుడు భగభగ మండుతున్నట్టు చుట్టూ తెల్లని మేఘాలు కమ్ముకున్న ఎండ మాత్రం తగ్గలేదు . ప్రజలు పగటిపూట బయటకు రావాలంటే భానుడిని చూసి భయపడుతున్నారు. వాతావరణ నిపుణులు మాత్రం ఇది గ్లోబల్ వార్మింగ్ ప్రభావం అని ముందస్తుగా హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం 33 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైన గణాంకాలు వాతావారణం గణాంకాలు ద్వారా తెలుస్తుంది. తద్వారా ప్రస్తుతం కర్నూలు అనంతపురంలో 33.సి డిగ్రీ ఉష్ణోగ్రత బానుడు ప్రభావం చూపినది. మండలంలో భానుడు భగభగలతో ప్రజలు చూసి ఉదయం పది నుంచి సాయంత్రం 6వరకు మండల వ్యాప్తంగా తీవ్ర ఇక్కట్లుఎదుర్కొంటున్నారు.మేఘాలకమ్ముకున్నప్పటికీ ఉష్ణోగ్రత తగ్గకపోవడంతో ఉక్కుపోత ఎక్కువగా ఉంది. దీంతో గృహాలలో ఫ్యాన్ల కింద ఉండేలా పరిమితం అవుతున్నారు జనాలు. ఇప్పటికే జిల్లాల 35,36, డిగ్రీల ఉష్ణోగ్రత కర్నూలు, అనంతపురం జిల్లాలలో అధిక ఉష్ణోగ్రత నమోదు అవుతుందని వాతావరణ శాఖ తెలిపింది. ఫీల్ లైక్ ఉష్ణోగ్రత 38.సి డిగ్రీలకు చేరడంతో పగటిపూట బయటకు రావాలంటే జనం జంకుతున్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు ,కూలీలు ,ఎండ వేడిమితోను అల్లాడిపోతున్నారు. తాగునీటి ఎద్దడి కూడా ఇప్పటికే మొదలైందని, భూగర్భ జలాలు నానాటికి తగ్గిపోవడంతో పశుపచ్చాదులు, మూగజీవాలకు సైతం నీటి ఎద్దడిని నెలకొంది అని స్థానికులు వాపోతున్నారు. ఏదిఏమైనా ఈ ఏడాది వర్షాకాలంలో ఎల్ నినో ప్రభావంతో ఈ రెండు నెలల వర్షాకాలం సీజన్ దాటిన వర్షాలు కనుమరుగై పోగాఅన్నదాతలుపరిస్థితినేడుఅయోమయపరిస్థితినెలకొంది.ప్రభుత్వంరైతులునుఆదుకోవాలసినఅవశ్యకథ ఎంతన వుంది.

# నెల్లూరులో వినాయక మండపాలను సందర్శించిన మంత్రి ఆనం

## ఆనం కుటుంబ ఆనవాయితీగా కాపు వీధి వినాయకుడికి ప్రత్యేక పూజలు

**నెల్లూరు, సెప్టెంబర్ 15, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నెల్లూరు నగరంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.
తొలుత నెల్లూరులోని తన నివాసం వద్ద తనయుడు ఆనం శుభకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
అనంతరం ఆనం కుటుంబం అనాదిగా ఆనవాయితీగా ప్రతి ఏటా పాల్గొనే కాపు వీధి వినాయక మహోత్సవాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్నారు.
తదుపరి మండపాల వీధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని మంత్రి సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.
ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండడంతో పాటు అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని మంత్రి విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు.
ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు భక్తి, ఐక్యత, సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమాల్లో మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి వెంట నెల్లూరు నగర ప్రముఖులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, కిమ్స్ డైరెక్టర్ తాళ్లూరు గిరినాయుడు, సోమశిల ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్,కేశవ చౌదరి, ఆనం రంగమయూర్ రెడ్డి తదితర ప్రముఖులు, స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణనాథుడి ఆశీస్సులతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలి మంత్రి నారాయణ.





**నెల్లూరు, సెప్టెంబర్ 15, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా నెల్లూరు సిటీ నియోజకవర్గం 13వ డివిజన్ మిట్టపాలెంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని మంత్రి నారాయణ ప్రారంభించారు. అనంతరం గణనాథుడి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.
మంత్రికి స్థానిక నాయకులు, గణేశ్ మిత్రమండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కాలనీలో పర్యటించి స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో పూజించుకునే పవిత్రమైన రోజు వినాయక చతుర్థి పర్వదినమన్నారు. గణనాథుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిలో పడి ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి చెందాలని విఘ్నేశ్వరుడిని కోరుకున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలతో ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.యువత, ప్రజలు ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొంటూనే సామాజిక బాధ్యతను కూడా పాటించాలని సూచించారు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ పర్యావరణహితంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.వినాయకుడి ఆశీస్సులతో విఘ్నాలు తొలగి ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి చెందాలని, సుందర నగరంగా నెల్లూరు రూపుదిద్దుకోవాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ హిమబిందు, నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, స్థానిక టీడీపీ నేతలు కాయల తిరుపతి, ఊటుకూరు చంద్ర, గణేశ్ మిత్రమండలి సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆవు పాలకు గిట్టుబాటు ధర ఏదీ..? సకీలాల శ్రీను ఆవేదన

**- పాల ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్నా.. ధర మాత్రం ఆశించిన స్థాయిలో లేదని రైతు ఆవేదన**



కందుకూర్ న్యూస్ (సెప్టెంబర్ 15)జనసముద్రం

ఆవు పాల ఉత్పత్తిపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు గిట్టుబాటు ధర లభించక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని సాయిరెడ్డిగూడ గ్రామ రైతు, ఉపసర్పంచ్ సకీలాల శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు.

పశువుల దాణా, మేత, వైద్యం, నిర్వహణ ఖర్చులు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ.. పాలకు లభిస్తున్న ధరకు ఆ ఖర్చులకు మధ్య వ్యత్యాసం పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. దీంతో చిన్న, సన్నకారు పాడి రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతోందన్నారు.

పాల ఉత్పత్తి చేసే రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా ప్రభుత్వం, సంబంధిత పాల సేకరణ సంస్థలు చర్యలు తీసుకోవాలని శ్రీను కోరారు. పాడి రైతుల సమస్యలను అధికార యంత్రాంగం పరిశీలించి, ఉత్పత్తి వ్యయానికి అనుగుణంగా ధర నిర్ణయించే అంశంపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రైతు కష్టానికి తగిన ప్రతిఫలం దక్కేలా పాల ధరలపై ప్రభుత్వం స్పష్టమైన విధానం ప్రకటించాల్సిన అవసరం ఉందని స్థానిక రైతులు అభిప్రాయపడుతున్నారు.

## ఇబ్రహీంపేటలో మెడికల్ క్యాంప్





ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15

జిల్లా మలేరియా అధికారి డాక్టర్ అరిపుల్లా ఆదేశాల మేరకు ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ భావన ఆధ్వర్యంలో గంగపేరూరు సచివాలయ పరిధిలోని ఇబ్రహీం పేట గ్రామంలో మంగళవారం మెడికల్ క్యాంప్ నిర్వహించి ప్రజలకు వివిధ వ్యాధులకు చికిత్స అందించడం జరిగినది.సిద్ధవటం సబ్ యూనిట్ ఆఫీసర్ ఇండ్ల సుబ్బరాయుడు గ్రామప్రజలకు కీటక జనిత వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగినది.ప్రతి కుటుంబం,ప్రతి వ్యక్తి పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని,దోమతెరలలోనే నిద్రించాలని తెలియపరిచారు.తరువాత ప్రతి ఇంటికి తిరిగి లార్వా సర్వే మరియు ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగినది.గ్రామంలోని మంచినీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో అబేట్, మురికిగుంటలలో ఆయిల్ బాల్స్ వదలడం జరిగినది.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ భాస్కర్ రెడ్డి,మగ ఆరోగ్య కార్యకర్త వెంకట సుబ్బయ్య, సిహెచ్ ఓ జ్ఞానమేరి స్త్రీ ఆరోగ్య కార్యకర్తలు నిర్మల,జ్యోతి ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## రాజకీయ పార్టీలతో ఎంపీడీవో సమావేశం

తూర్పుగోదావరి/ సీతానగరం/
సెప్టెంబర్ 15/ జనసముద్రం న్యూస్:



స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నేడు అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ఎం భారతి ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణకుగాను మొత్తం 74 పోలింగ్ స్టేషన్ల జాబితాను సిద్ధం చేశారు. ఈ జాబితాను మండల కార్యాలయం, గ్రామ పంచాయతీల నోటీస్ బోర్డుల్లో ప్రచురించినట్లు ఆమె తెలిపారు. పోలింగ్ స్టేషన్ల జాబితాపై చర్చించి, సలహాలు, సూచనలు స్వీకరించేందుకు నేడు ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

## ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ స్టేషన్ల జాబితా విడుదల





తూర్పుగోదావరి/ సీతానగరం/
సెప్టెంబర్ 15/ జనసముద్రం న్యూస్:

స్థానిక మండల పరిషత్, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల 2వ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పోలింగ్ స్టేషన్ల వివరాలను అందుబాటులో ఉంచినట్లు ఎంపీడీవో ఎం. భారతి తెలిపారు. మండల పరిధిలోని 20 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ల జాబితాను స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం మరియు అన్ని గ్రామ పంచాయతీల నోటీసు బోర్డులలో ప్రజల పరిశీలన కోసం ప్రదర్శించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎంవి రెడ్డి, ఏవో సుబ్రహ్మణ్యం, కంప్యూటర్ ఆపరేటర్ సతీష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంఏ తెలుగు కోర్సు అడ్మిషన్ల గడువు పొడిగింపు

### జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి ఆచార్య గడ్డం వెంకన్న



హనుమకొండ సెప్టెంబర్ 15(జనసముద్రం)

వరంగల్ హంటర్ రోడ్ లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో 2026-2027 విద్యా సంవత్సరానికి ఎంఏ తెలుగు రెగ్యులర్ కోర్సు లో ప్రవేశానికి గాను ఈ నెల 21 వరకు గడువు పొడిగించినట్లు జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి ఆచార్య గడ్డం వెంకన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు రెండు సెట్ల జిరాక్స్ ప్రతులు, మూడు పాస్ పోర్టు సైజు ఫోటోలు తీసుకొని రావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇతర వివరాల కోసం 99891 39136, 99894 17299 సెల్ నెంబర్ల ద్వారా సంప్రదించాలని సూచించారు.

## ప్రభుత్వ బడికి అంతర్జాతీయ హంగులు.

**- రూ.8 కోట్లతో స్టోన్‌హౌస్‌పేట ఆర్ ఎస్ ఆర్ ప్రభుత్వ హైస్కూల్ రూపురేఖల మార్పు**
**- 43 తరగతి గదులు,ఆధునిక ల్యాబ్‌లు,ఎకరా స్థలంలో క్రీడా ప్రాంగణం.**
**- వి ఆర్ సి స్ఫూర్తి,మంత్రి నారాయణ చొరవతో వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా ఎంపీ వేమిరెడ్డి దాతృత్వం**
**- నేడు పాఠశాలను ప్రారంభించనున్న మంత్రి నారా లోకేశ్**







నెల్లూరు, సెప్టెంబర్ 15, జన సముద్రం జిల్లా ప్రతినిధి.

ప్రభుత్వ పాఠశాలంటే నాలుగు గోడలు,కొన్ని తరగతి గదులు అనే రోజులు పోయాయి. పేద విద్యార్థులకు సైతం కార్పొరేట్, అంతర్జాతీయ స్థాయి విద్యా వసతులు అందుబాటులోకి రావాలన్న లక్ష్యంతో నెల్లూరు సిటీలో సాగుతున్న విద్యాయజ్ఞం సత్ఫలితాలిస్తోంది. ఆ దిశగా స్టోన్‌హౌస్‌పేటలోని ఆర్ ఎస్ ఆర్ ప్రభుత్వ హైస్కూల్ సరికొత్త రూపాన్ని సంతరించుకుంటోంది.

వి ఆర్ సి ప్రభుత్వ హైస్కూల్‌ను ఆధునిక ప్రమాణాలతో తీర్చిదిద్దిన స్ఫూర్తితో మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చొరవతో వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సుమారు రూ. 8 కోట్లతో ఆర్ ఎస్ ఆర్ పాఠశాల రూపురేఖలను పూర్తిగా మార్చేశారు.

**43 తరగతి గదులతో విద్యా ప్రాంగణం**

రెండంతస్తుల్లో భారీ నిర్మాణంతో 43 తరగతి గదులు సిద్ధమవుతున్నాయి. విద్యార్థులకు డిజిటల్ బోధన అందించేందుకు ఎల్ఈడి స్క్రీన్లు, అధునాతన బెంచీలను ఏర్పాటు చేస్తున్నారు.పాఠ్యపుస్తకాలకే విద్యను పరిమితం చేయకుండా ప్రయోగాత్మక, సాంకేతిక విద్యకు ప్రాధాన్యం ఇస్తూ కంప్యూటర్, రోబోటిక్స్, ఆస్ట్రో, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ ల్యాబ్‌లు ఏర్పాటు చేశారు.అలాగే విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఆర్ట్, మ్యూజిక్, డాన్స్, లాంగ్వేజ్ రూమ్‌లు తదితర ప్రత్యేక వసతులను కల్పిస్తున్నారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ ఆధునిక టాయిలెట్లను ఏర్పాటు చేశారు.

**ఎకరా స్థలంలో ఆటల ప్రపంచం**

చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలన్న ఉద్దేశంతో పాఠశాలలో విశాలమైన క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ఎకరా స్థలంలో ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేయడంతో పాటు ఫుట్‌బాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్ కోర్టులు సిద్ధం చేస్తున్నారు.అదనంగా కిడ్స్ ప్లే ఏరియా, సెన్సరీ పార్క్, అవుట్‌డోర్ జిమ్ వంటి సదుపాయాలను కల్పించారు. సుమారు 21 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన సింథటిక్ కోర్టు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

**నర్సరీ నుంచి పదో తరగతి వరకు.**

ఆర్ ఎస్ ఆర్ ప్రభుత్వ హైస్కూల్‌ను నర్సరీ నుంచి పదో తరగతి వరకు విద్యాబోధనకు అనువుగా తీర్చిదిద్దుతున్నారు. ఒకే ప్రాంగణంలో పాఠశాల విద్యకు అవసరమైన తరగతి గదులు, ల్యాబ్‌లు, గ్రంథాలయం, కళలు, క్రీడలు, డిజిటల్ విద్య తదితర సదుపాయాలను అందుబాటులోకి తీసుకొస్తున్నారు.నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 15 వేల మంది నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఆస్తిగా అందించాలన్నది మంత్రి నారాయణ సంకల్పం.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు కూడా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులతో సమానంగా ఆధునిక సదుపాయాలను వినియోగించుకోవాలన్న లక్ష్యంతో మంత్రి నారాయణ ఈ విద్యాయజ్ఞాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.పేద పిల్లల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యే నిజమైన ఆస్తి అనే ఆలోచనతో సాగుతున్న ఈ కార్యక్రమానికి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వంటి దాతలు ముందుకు రావటం అభినందనీయం.

**నెల్లూరులోనే మకాం వేసిన షరణి**

పాఠశాల పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లను పూర్తి చేయడంలో మంత్రి నారాయణ కుమార్తె పొంగూరు షరణి కీలకంగా వ్యవహరిస్తున్నారు. తండ్రి ఆదేశాల మేరకు నెల్లూరులోనే మకాం వేసి నిర్మాణ పనులు, వసతుల ఏర్పాట్లను పరిశీలిస్తూ అధికారులతో సమన్వయం చేస్తున్నారు.

**16న లోకేశ్ చేతుల మీదుగా ప్రారంభం**

అన్ని హంగులతో సిద్ధమవుతున్న ఆర్ ఎస్ ఆర్ ప్రభుత్వ హైస్కూల్‌ను నేడు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించనున్నారు. తర్వాత అదే స్థాయిలో మరో ప్రభుత్వ పాఠశాల అంతర్జాతీయ ప్రమాణాలతో రూపుదిద్దుకోవడం నెల్లూరు సిటీ విద్యారంగంలో కీలక పరిణామంగా మారింది.

## నేడు కోవూరుకు నారా లోకేష్ ఘనస్వాగతానికి సిద్ధమవుతున్న టీడీపీ శ్రేణులు

**- ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్న లోకేష్ ఉషోదయ డైరీ పార్లర్ వద్ద మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు కోవూరు క్యాడర్ మీటింగ్**
**- కూటమి ప్రభుత్వం వచ్చాక తొలిసారి రాక స్థానిక పోరుకు ముందు టీడీపీ శ్రేణుల్లో కొత్త జోష్**
**- కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలి: కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



నెల్లూరు, సెప్టెంబర్ 15, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి, యువనేత శ్రీ నారా లోకేష్ బుధవారం కోవూరు నియోజకవర్గంలో పర్యటించనున్నారని శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. మంగళవారం నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ, ఈ పర్యటనలో భాగంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి కాంస్య విగ్రహాన్ని నారా లోకేష్ ఆవిష్కరిస్తారని వెల్లడించారు. అనంతరం ఉషోదయ డైరీ పార్లర్ ఆవరణలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే కోవూరు క్యాడర్ మీటింగ్‌లో పాల్గొని నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు.

యువగళం పాదయాత్ర అనంతరం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారిగా కోవూరుకు వస్తున్న నారా లోకేష్ కి ఇంతకు ముందెన్నడూ లేని రీతిలో ఘనస్వాగతం పలకాలని శ్రేణులను ఆహ్వానించారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు-ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మహ్మద్ ఫరూఖ్ సమక్షంలో ఈ కార్యక్రమం వైభవంగా జరగనుందని ఎమ్మెల్యే తెలిపారు.

త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నారా లోకేష్ కోవూరు పర్యటన పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతుందని ప్రశాంతి రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నారా లోకేష్ స్వాగత ర్యాలీ, ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ, క్యాడర్ మీటింగ్ సభా స్థలి ఏర్పాట్లను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. కార్యక్రమానికి తరలివచ్చే కార్యకర్తలకు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పార్కింగ్, ఇతర వసతులు పక్కాగా ఉండాలని అధికారులకు, స్థానిక నాయకులకు సూచనలు చేశారు.

## స్వర్ణ నంది పురస్కారం అందుకున్న హింగే భాస్కర్‌కు నాగూర్ల వెంకటేశ్వర్లు ఘన సత్కారం

ఎల్కతుర్తి సెప్టెంబర్ 15 (జనసముద్రం)

వ్యవసాయ రంగంలో రైతులకు అందిస్తున్న సేవలను గుర్తించి స్వర్ణ నంది పురస్కారం అందుకున్న రైతు నాయకులు హింగే భాస్కర్ను తెలంగాణ ఫర్టిలైజర్ అండ్ సీడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు ఘనంగా సత్కరించారు.రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న హింగే భాస్కర్ సేవలను గుర్తించి స్వర్ణ నంది పురస్కారం అందుకోవడం పట్ల నాగూర్ల వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. రైతుల కోసం అంకితభావంతో పనిచేస్తున్న వారికి ఇలాంటి పురస్కారాలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు.ఈ సందర్భంగా నాగూర్ల వెంకటేశ్వర్లు తన నివాసంలో హింగే భాస్కర్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.భవిష్యత్తులోనూ రైతుల సంక్షేమం కోసం మరింతగా సేవలందించాలని ఆకాంక్షించారు.రైతుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, రైతులకు అవసరమైన సూచనలు, సహకారం అందిస్తూ హింగే భాస్కర్ చేస్తున్న సేవలు అభినంద నీయమని పలువురు పేర్కొన్నారు.రైతు సంక్షేమం కోసం పనిచేసే నాయకులను గుర్తించి గౌరవించడం ద్వారా మరింత మంది రైతు సేవా కార్యక్రమాల వైపు ముందుకు రావడానికి స్ఫూర్తి లభిస్తుందని అన్నారు.



## భక్తిశ్రద్ధలతో వీరభద్రేశ్వర స్వామి జయంతి వేడుకలు



హనుమకొండ సెప్టెంబర్ 15 (జనసముద్రం)

భద్రపదమాసం మొదటి మంగళవారం సందర్భంగా శ్రీ వీరభద్రేశ్వర స్వామి జన్మదినాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా జంగమ సమాజం ఆధ్వర్యంలో వీరభద్రేశ్వర స్వామి జయంతి వేడుకలను హసన్‌పర్తిలోని శ్రీ మార్కండేయ శివాలయంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా జంగమ సమాజ సభ్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి శ్రీ వీరభద్రేశ్వర స్వామివారి అనుగ్రహం ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు అభివృద్ధి చెందాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, రాష్ట్రం సస్యశ్యామలంగా వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థించారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా జంగమ సమాజం అధ్యక్షులు గురుమూర్తి గురుదత్త, వర్కింగ్ ప్రెసిడెంట్ కోకిలవాయి మఠం సురేష్ బాబు, కోశాధికారి గురుమూర్తి భద్రదేవ్, సహాయ కార్యదర్శి సదానిరంజన్ సిద్ధాంతి, మఠం రాజేష్ కుమార్, సాంబయ్య, శివప్రసాద్, సరళ, గిరిజ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో కనుమరుగైన గిరిజన సంక్షేమం

- గిరిజనుల ఆత్మగౌరవానికి అండగా నాటి కేసీఆర్ పాలన
- తండాలకు గ్రామపంచాయతీ హోదా, 10% రిజర్వేషన్ పెంపు
- తండాల రూపురేఖలు మార్చి గిరిజనులకు కొత్త రాజకీయ గుర్తింపు ఇచ్చిన ఘనుడు కేసీఆర్
- కల్వకుర్తి బీఆర్ఎస్ ఇంచార్జి జైపాల్ యాదవ్

సెప్టెంబర్ 15/ జనసముద్రం న్యూస్ :

బీఆర్ఎస్ పరిపాలనలో గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, గిరిజనులను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి వైపు ముందుకు నడిపించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కల్వకుర్తి ఇంచార్జి,మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ అన్నారు. మంగళవారం కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులకు అందించిన రాజకీయ, ఆర్థిక సంక్షేమ ఫలాలను గురించి వివరించారు. తెలంగాణ వ్యాప్తంగా గిరిజనుల జనాభా ఆధారంగా 17/9/2022 రోజున ఉద్యోగ,ఉపాధి మరియు రాజకీయ అంశాలలో 6 శాతం ఉన్న గిరిజన రిజర్వేషన్ ను 10% శాతానికి పెంచి గిరిజనుల మనసులను గెలిచారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా3146తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించి ప్రతి పంచాయతీకి 20 లక్షల రూపాయల గ్రామపంచాయతీ బిల్డింగును, మౌలిక వసతులైన సిసి రోడ్లు, వీధిలైట్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు ప్రత్యేక నిధులు మరియు మిషన్ భగీరథ ద్వారా ఉచిత నాణ్యమైన మంచినీరు అందించిన పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 300 ఎస్టి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల మరియు బాలుర పాఠశాలలు మరియు కాలేజీలు ఏర్పాటు చేసినట్లు,




ప్రతి మండలానికి ఒక కస్తూర్బా పాఠశాల మరియు కాలేజీ, ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేసి గిరిజనులు విద్యలో ముందుండే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సేవాలాల్ జయంతిని సెలవు దినముగా ప్రకటించతోపాటు అధికారికంగా సేవాలాల్ జయంతిని నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు గుర్తుచేశారు.కల్వకుర్తినియోజకవర్గంకల్వకుర్తి,వెల్దండ,ఆమనగల్,కడ్తాల్,తలకొండపల్లి,మాడుగుల మండలాలలో కోట్ల రూపాయల వ్యయంతో గిరిజన భవనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత గిరిజన విద్యార్థులకు ప్రీ,పోస్ట్ మెట్రిక్యులేషన్స్ స్కాలర్షిప్స్ సుమారు 2091 కోట్ల రూపాయలు అందించినట్లు తెలియజేశారు. దీనితో పాటుగా విదేశీ విద్య కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థులకు సుమారు 35.19 కోట్లు అందించినట్లు తెలిపారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్షల మంది గిరిజనులకు చేయూతను అందించినట్లు తెలియజేశారు. అదేవిధంగా గిరిజన సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్, ఎస్సీ, ఎస్టీలకు 90% సబ్సిడీతో అగ్రికల్చర్ మరియు హార్టికల్చర్ ద్వారా వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు కూడా అందించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 301 గిరిజన ప్రీ, పోస్ట్ మెట్రిక్ హాస్టలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2017 సంవత్సరంలో కెసిఆర్ నాయకత్వంలో ఎస్టి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ యాక్ట్ - 2017 ద్వారా 2017 నుండి 2024 వరకు 33,169.77 కోట్ల నిధులను బడ్జెట్లో కేటాయించి గిరిజనుల సంక్షేమానికి,అభివృద్ధికి దారులు వేసినట్లు తెలిపారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ హయంలో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి వైపు ప్రయాణం చేసిన గిరిజనుల పట్ల నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఏర్పడి 33 నెలలు అవుతున్న ఎన్నికలలో గిరిజనుల సంక్షేమానికి ఇచ్చిన ఏ హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా ఆ తండాలలో 17వ తేదీన బీఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి మరియు సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేయజెసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,సింగల్ విండో ఛైర్మన్ భాస్కర్ రావు, మిషన్ భగీరధ రాష్ట్ర మాజీ చైర్మన్ ఉప్పల వెంకటేష్,కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,మాజీ జడ్పీటీసీలు విజితా రెడ్డి,దశరత్ నాయక్,బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ లక్ష్మీ నర్సింహ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు సింగం విజయ్ గౌడ్,శంకర్ యాదవ్,కంబాలపల్లిపరమేష్,జంగిలినిరంజన్,వైస్ ఎంపీపీశంకర్నాయక్,ఆనంద్,సర్పంచులుశ్రీనునాయక్,ప్రియారామచందర్,రామచందర్ నాయక్,సేవ్య నాయక్,డాన్ శ్రీను నాయక్ నాయకులు గోపాల్ నాయక్,పంత్యా నాయక్,కోట శ్రీను,జగన్,సైదులు,రామకృష్ణ,కొట్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టం కింద కేసు నమోదు నిందుతుడిని కోర్టుకు హాజరుపరిచిన పోలీసులు

నర్సాపురం సెప్టెంబర్ 15 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు నర్సాపురం పట్టణ సీఐ ఆకుల రఘు తెలిపారు. నిందితుడిపై నర్సాపురం టౌన్ పోలీస్ స్టేషన్లో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి గ్రామం తులవారి కాలువకు చెందిన దిడ్ల ప్రసన్న (54) ప్రస్తుతం నర్సాపురం పట్టణంలోని రాయపేట, కేసరివారి వీధి, 18వ వార్డులో నివసిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 14న వినాయక చవితి సందర్భంగా తన అమ్మమ్మ ఇంటికి వచ్చిన 13 ఏళ్ల బాలిక ప్రసాదం ఇచ్చేందుకు సమీపంలోని ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా, అదే భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్లో అద్దెకు ఉంటున్న నిందితుడు ఆమెను అడ్డుకుని అసభ్యంగా ప్రవర్తించినట్లు సీఐ తెలిపారు. దీంతో భయాందోళనకు గురైన బాలిక గట్టిగా కేకలు వేయడంతో నిందితుడు



తన ఇంట్లోకి వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు. బాలిక కేకలు విని బయటకు వచ్చిన ఆమె తల్లికి జరిగిన విషయాన్ని తెలిపిందన్నారు. ఈ ఘటన ఈ నెల 14న మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో నర్సాపురం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయపేట, కేసరివారి వీధిలో జరిగినట్లు తెలిపారు. బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు నర్సాపురం టౌన్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నంబర్ 159/2026గా బీఎన్ఎస్ సెక్షన్లు 74, 75(2), 351(2), పోక్సో చట్టంలోని సెక్షన్లు 7, 8 కింద కేసు నమోదు చేసినట్లు సీఐ రఘు తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు రాయపేటలోని నిందితుడి నివాసంలో అరెస్ట్ చేసి, అనంతరం కోర్టుకు హాజరుపరిచినట్లు చెప్పారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని, చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

,మైనర్ బాలికలు మహిళల జోలికి వస్తే జైలుకే

మైనర్ బాలికలు, మహిళలపై లైంగిక వేధింపులు, దాడులకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని సీఐ ఆకుల రఘు హెచ్చరించారు. మహిళలు, బాలికల భద్రతకు భంగం కలిగించే వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడం ఖాయమని స్పష్టం చేశారు. బాలికలపై లైంగిక వేధింపులు, దాడులకు పాల్పడే వారి విషయంలో ఎలాంటి ఉపేక్ష ఉండదని నర్సాపురం టౌన్ పోలీసులు తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల గడువు ఈనెల 30 వరకు పొడిగించేలా చూడాలని.. తహశీల్దార్ కిరణకుమార్ కు ప్రజాసంఘాలు విజ్ఞప్తి

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 15;

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల గడువును 2026 సెప్టెంబర్ 30 నెలాఖరు వరకు పొడిగించేలా చూడాలని కోరుతూ మంగళవారం మాచర్ల తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ బి.కిరణ్ కుమార్ ను కలిసి దళిత ప్రజా సంఘ నాయకులు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మరియు పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గురజాల అప్పారావు మాట్లాడుతూ.. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా కింద అర్హులైన వారు కొత్త పింఛన్ల కొరకు స్వర్ణ గ్రామం, వార్డు సచివాలయాల్లో 2026 సెప్టెంబర్ 7 నుండి సెప్టెంబర్ 16 తేదీ వరకూ దరఖాస్తులు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు గడువు ఇవ్వటం జరిగిందని,



అర్హులైన వారు కొంతమంది పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, మరి కొంతమంది అర్హులైన వారు ఇంకా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవలసి ఉన్నదని, అర్హులై ఉండి దరఖాస్తు చేసుకునేవారు మిగిలిపోయారని ,ఇటీవల ప్రభుత్వ సెలవులు మూడు రోజులు రావడంతో 12 ,13 14 తేదీలలో ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు కావడం వల్ల అధికారులు ఎవరు అందుబాటులో ఉండరు. కాబట్టి పలుమార్లు సర్వర్లు మొరాయించటం పట్ల చాలామంది దరఖాస్తు చేసుకోలేకపోయారని , ఈ కారణములు చేత అర్హులై ఉండి పింఛన్లకు దరఖాస్తు చేసుకునేవారు మిగిలిపోయారని రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లకు దరఖాస్తు చేసుకునేవారు ఈసమస్యతో ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఈ సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పింఛన్ దరఖాస్తు గడువును సెప్టెంబర్ 30 చివరి వరకు పొడిగించేలా చూడాలని వారు తహశీల్దార్ ను కోరారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకొని ఎన్టీఆర్ భరోసా పింఛన్ గడువును పొడిగించేలా చూడాలని మీడియా ద్వారా వారు ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై తహశీల్దార్ సానుకూలంగా స్పందించి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చూస్తానని తహసీల్దార్ తెలియజేశారని వారు తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో గణేష్ ప్రతిష్టాపణ

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.

అమనగల్ పట్టణ కేంద్రంలో మార్కండేయ యువజన సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ దేవాలయ ఆవరణలో వేద మంత్రాల నడుమ కుల బాంధవుల సమక్షంలో మహా గణపతి ప్రతిష్టాపణ .భజన కార్యక్రమాలు అనంతరం అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మామిడిశెట్టి రవి,చెరుకు రవి,గుద్దేటి మహేష్ నేత,సిరందాస్ గోపి,గుర్రం దినేష్, కుల బాంధవులు ఎంగలి యాదగిరి, గాజుల సత్య రాములు,ఎంగలి రఘు,దోర్నాల ఈశ్వరయ్య, మసున గిరి,అరగొండ మధు,ఎంగలి.రమేష్,ఎంగలి శ్రీధర్,చిలివేరు వాసు,పున్న శ్రీను,గుజ్జరి శ్రీను,పాలాది శ్రీను,చెరుకు యాదగిరి,ఎంగలి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు....



# మోదీ పుట్టినరోజున మునికూడలి ఘాట్ నందు దీపోత్సవం : నీరుకొండ వీరన్న చౌదరి

తూర్పుగోదావరి/ సీతానగరం/ సెప్టెంబర్ 15/ జనసముద్రం న్యూస్ :



ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా రేపు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పవిత్ర గోదావరి తీరంలోని మునికూడలి ఘాట్ వద్ద దీపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీజేపీ సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పార్టీ పిలుపుమేరకు "సేవా సంకల్ప్ అభియాన్" పేరిట మోదీ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 17న ప్రతి ఇంటా ఒక 'ఆశీర్వాద దీపం' వెలిగించాలని పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సందర్భంగా కూటమి నాయకులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వీరన్న చౌదరి కోరారు.

# మాచర్లలో భక్తి సందడి మండపాలు దగ్గర యాగంటి పూజ కార్యక్రమాలు .

- వినాయకుడి ఆశీస్సులతో మాచర్ల ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి
- కుటుంబ సమేతంగా విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన యాగంటి మల్లికార్జున రావు

జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15

మాచర్ల పట్టణంలోని పలు వార్డుల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్న వేళ.. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు కుటుంబ సమేతంగా పలు వినాయక మండపాలను సందర్శించి విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు..

భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించిన యాగంటి.. మాచర్ల నియోజకవర్గ ప్రజలందరికీ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు...వినాయక ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలే కాకుండా.. ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకొచ్చే ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. మాచర్లలో భక్తి, సోదరభావం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు.. మండపాల వద్ద స్థానికులతో, యువతతో, ఉత్సవ కమిటీ సభ్యులతో ఆత్మీయంగా మమేకమైన యాగంటి మల్లికార్జున రావుకు నిర్వాహకులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు.





మాచర్ల ప్రజలతో మమేకమవుతూ.. ప్రజా కార్యక్రమాల్లో ముందుండే నాయకుడిగా యాగంటి మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో శివ, యాగంటి ప్రతాప్, మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు, అల్లం వెంకటేశ్వర్ రెడ్డి, చెన్న, బొట్టు కోటేశ్వరరావు, కృష్ణ, స్వామి, కొండలు, వెంకటేష్, శివ, శ్రీను,తదితరులతో పాటు స్వామివారి కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

" వినాయకుడి ఆశీస్సులు.. మాచర్ల ప్రజల సంక్షేమమే లక్ష్యం!"

# బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించిన మోడల్ స్కూల్ వృత్తి విద్య విద్యార్థులు




రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15

రాయచోటిలోని పి.ఎం.శ్రీ ఏపీ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలకు చెందిన ఐటి – ఐటిఈఎస్ వృత్తి విద్యా విద్యార్థులు స్థానిక బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాలలో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, వివిధ వృత్తి విద్యా కోర్సుల ప్రాముఖ్యతను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులు వివిధ ప్రయోగశాలలను, వర్క్షాపులను సందర్శించి, ప్రాజెక్టుల తయారీ విధానంపై అవగాహన పెంచుకున్నారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థులకు వృత్తి విద్యలో ఉన్న అవకాశాలు, భవిష్యత్ ప్రణాళికల గురించి వివరించారు. ఈ సందర్శన తమకు ఎంతో ఉపయోగపడిందని, సాంకేతిక అంశాలపై కొత్త విషయాలు తెలుసుకున్నామని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఐటి – ఐటిఈఎస్ వృత్తి విద్యా బోధకులు లోకేశ్ మరియు తుమ్మలప్ప, కళాశాల చైర్మన్ భాస్కర్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే ఆళ్ల నాని మృతి పట్ల ఏలూరు ఎం.ఎల్.ఏ బడేటిరాధాకృష్ణయ్య(చంటన్న) సంతాపం.

జన సముద్రం న్యూస్ ,ఏలూరు సిటీ,సెప్టెంబర్15

ఏలూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆళ్ల నాని (ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్) గారు కన్నుమూయడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని జనసేన నాయకులు శ్రీ నారా శేషు ఒక ప్రకటనలో తెలిపారు.

1969 డిసెంబర్ 30న జన్మించిన ఆళ్ల నాని ప్రజా జీవితంలో కీలక పాత్ర పోషిస్తూ, ప్రజా సేవలో తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. ఆయన మృతి ఏలూరు ప్రజలకు, రాజకీయ వర్గాలకు తీరని లోటని అన్నారు.ఆళ్ల నాని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి



చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# గిరిజన మోర్చ అధ్యక్షులు గా బాణావత్ లాల్ నాయక్.



జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.

ఆమనగల్లు మండల బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో బాణావత్ లాలు నాయక్. ఆమనగల్లు గిరిజన మోర్చా అధ్యక్షులుగా , మరియు బీసీ మోర్చా మండల అధ్యక్షులుగా గండికోట జంగయ్య. నియమించడం జరిగింది బిజెపి రాష్ట్ర నాయకులు .తల్లోజు ఆచారి.పిలుపు మేరకు , ఆమనగల్లు మండల బీజేపీ అధ్యక్షులు ఎర్రవోలు శ్రీనివాస్.వారిని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షులు లాలు నాయక్ మరియు గండికోట జంగయ్య. మాట్లాడుతూ , గిరిజనుల బీసీలకు కోసం, శ్రద్ధగా పని చేస్తానని, పార్టీ నేతలు,పార్టీ విధి విధానాలు అనుసరించి గిరిజన బీసీ లా భవిష్యత్తు గురించి ముందుకు సాగుతామని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోరేటి నరసింహా. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సురిగి జగన్ గౌడ్. మండల ఉపాధ్యక్షులు వరికుప్పల శ్రీనివాస్. తదితరులు పాల్గోన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం ,సెప్టెంబర్,16,2026

# ఘనంగా వినాయక చవితి వేడుకలు



జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 15

విజయపురిసౌత్: వినాయకచవితి వేడుకలను విజయపురిసౌత్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు.
స్థానిక సాయిబాబా ఆలయం,మెయిన్ బజార్,శ్రీ సీతారామ ఆలయం,సాగర్ క్యాంపు,డౌన్ మార్కెట్,ఏపీ జెన్కో క్వాటర్స్,ఓల్డ్ ఆస్పత్రి తదితర ప్రాంతాల్లో వినాయకుడి విగ్రహాలను ఏర్పాటుచేసి భక్తిశ్రద్ధలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయా దేవాలయాల్లో అర్చకులు దీపక్ పాండే,గుడిపూడి బ్రహ్మాచార్యులు,ప్రశాంత్ శర్మ,హనుమంతా చార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.విజయపురిసౌత్ కుడి కాలువ,నూతన వంతెన,తాళ్లపల్లి సాగర్ కుడి కాలువ,అనుపు కృష్ణా జలాశయం వద్ద విజయపురిసౌత్ ఎస్ ఐ గిరిబాబు ఆధ్వర్యంలో నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# జనసేన కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల సహాయం





జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 15

విజయపురిసౌత్: మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త శీలం శ్రీను విద్యుత్ షాక్ తో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మృతుని కుటుంబానికి రూ.5 లక్షల రూపాయల సహాయం కేటాయించడంతో జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గ సమన్వయకర్త బుసా రామాంజనేయులు ఆధ్వర్యంలో మృతి చెందిన శీలం శ్రీను కుటుంబానికి 5 లక్షలు చెక్కును మంగళవారం అందజేశారు. బుసా రామాంజనేయులు మృతుడు శ్రీను కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మాచర్ల మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుండెబోయిన సాంబశిరావు, జిల్లా కార్యదర్శి హరి,జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు

# ద్వారకాతిరుమలలో ఘనంగా గణపతి

## 5వ వార్షికోత్సవం..భారీ అన్నదానం





జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
సెప్టెంబర్ 15 ద్వారకాతిరుమల

ద్వారకాతిరుమల తూర్పు వీధి, ఆంజనేయస్వామివారి వెనుక భాగంలోని రెండవ వార్డులో 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గణపతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు శ్రీ లంబోదర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో సుమారు 2,000 మందికి పైగా భక్తులు విచ్చేసి మహాప్రసాదాన్ని స్వీకరించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖులు స్వయంగా భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు.ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల గ్రామ అధ్యక్షులు పాకనాటి శేషుబాబు, మండల వాణిజ్య సేల్ అధ్యక్షులు మహంకాళి గంగాధర్ రావు, వార్డు మెంబర్ బొండాడ సత్తిబాబు, జనసేన వార్డు మెంబర్ కొయ్య శివకుమార్, మండల బీసీ సెల్ కార్యదర్శి రంగనాయకులు, శ్రీ లంబోదర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ అన్నదాన కార్యక్రమం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ఏజెన్సీలో పింఛన్ల దరఖాస్తుకు గడువు పెంచాలి

**- నెట్‌వర్క్, సర్వర్ సమస్యలతో వందలాది మంది అర్హులకు దరఖాస్తు అవకాశం దూరం సెప్టెంబర్ 30 వరకు పొడిగించాలని వైసీపీ నేతల డిమాండ్**



జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 15

అల్లూరి జిల్లా కొయ్యూరు ఏజెన్సీ ప్రాంతాల్లో నూతన ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం నిర్దేశించిన గడువును సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగించాలని కొయ్యూరు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రస్తుత గడువు సెప్టెంబర్ 16తో ముగియనున్న నేపథ్యంలో కనీసం మరో 15 రోజులు అవకాశం కల్పించాలని కోరారు.ఈ మేరకు కొయ్యూరు మండల వైసీపీ కార్యదర్శులు వారా నూకరాజు (పండు),పెట్ల గాంధీ (గోపవరం), పేసా అధ్యక్షుడు దేపూరి రాజుబాబు తదితర స్థానిక నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి వారా నూకరాజు (పండు) మాట్లాడుతూ.. కొయ్యూరు మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంత పరిధిలో ఉండటంతో ఇక్కడి గిరిజనులు భౌగోళిక పరిస్థితుల కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మారుమూల కొండ ప్రాంతాల్లోని గ్రామాలకు రవాణా సౌకర్యాలతో పాటు మొబైల్ నెట్‌వర్క్, ఇంటర్నెట్ సదుపాయాలు కూడా సరిగా లేకపోవడంతో ఆన్‌లైన్‌లో పింఛన్ దరఖాస్తు చేసుకోవడం కష్టంగా
మారిందన్నారు.ఇటీవల వరుస ప్రభుత్వ సెలవులు రావడంతో పాటు నెట్‌వర్క్ సిగ్నల్, సర్వర్ సమస్యలు తలెత్తడంతో వందలాది మంది అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోలేకపోయారని పేర్కొన్నారు. దరఖాస్తు ప్రక్రియకు అవసరమైన ధ్రువపత్రాలు, ఆధార్ సంబంధిత ప్రక్రియలు పూర్తి చేసుకునేందుకు కూడా మారుమూల ప్రాంతాల ప్రజలకు సమయం అవసరమని తెలిపారు.ఏజెన్సీ ప్రాంతాల ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ఒక్క అర్హుడైన గిరిజనుడు కూడా పింఛన్ ప్రయోజనానికి దూరం కాకుండా ప్రభుత్వం దరఖాస్తు గడువును సెప్టెంబర్ 30 వరకు పొడిగించాలని కోరారు. అర్హులందరికీ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించేలా సచివాలయాల్లో ప్రత్యేక సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# బాలారం ఏకలవ్య పాఠశాలలో వైద్య శిబిరం

## విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించిన అపోలో వైద్య బృందం

జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 15



అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం బాలారం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. విశాఖపట్నం హెల్త్ సిటీ అపోలో ఆసుపత్రికి చెందిన డాక్టర్ మైథిలీలక్ష్మి ఆధ్వర్యంలో వైద్యుల బృందం పాఠశాలకు చేరుకుని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించింది.ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి పలు ఆరోగ్య సమస్యలను గుర్తించినట్లు పాఠశాల హెల్త్ మేడం విజయలక్ష్మి తెలిపారు. ఐదుగురు విద్యార్థుల్లో సికిల్ సెల్ అనీమియా ఉన్నట్లు గుర్తించగా, కొంతమంది విద్యార్థుల్లో రక్తహీనత (బ్లడ్ తక్కువగా ఉండటం), కంటి సంబంధిత సమస్యలు, చర్మ అలర్జీ వంటి సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. అవసరమైన వైద్య సూచనలు, తదుపరి చికిత్సకు సంబంధించిన సలహాలను వైద్యులు అందించారు.ఈ వైద్య శిబిరంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ ప్రకాష్, చంద్రబాన్, శ్యామ్, హెల్త్ మేడం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు.

# పాఠశాలలు చదివే విద్యార్థుల భవిష్యత్తుకి పునాదులు

**- ఆధునిక సదుపాయాలతో ప్రాథమిక పాఠశాల భవనాల నిర్మాణం**
**- వీరవాసరం, రాయకుదురులో ప్రాథమిక పాఠశాల నూతన భవనాలు, సిసి రోడ్లు, సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు**

భీమవరం సెప్టెంబర్ 15
జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్









పాఠశాలలు చదివే విద్యార్థుల భవిష్యత్తుకి పునాదులను, కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ఆధునిక మౌలిక సదుపాయాలతో ప్రాథమిక పాఠశాల భవనాలను నిర్మిస్తున్నామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. మంగళవారం వీరవాసరం గ్రామం పెదపేటలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని, నడపనవారిపాలెం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ బడుల్లో కల్పిస్తున్న ఈ సదుపాయాలను తల్లిదండ్రులు,విద్యార్థులుసద్వినియోగంచేసుకోవాలని అన్నారు. రాయకుదురులో సిసి రోడ్లు, సైన్స్ ల్యాబ్ ప్రారంభం భీమవరం శివారు గ్రామాలకు సైతం సిమెంట్ రోడ్లు వేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, భీమవరం, వీరవాసరంలోని అన్ని గ్రామాల్లో సిసి రోడ్లకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. వీరవాసరం మండలం రాయకుదురు గ్రామంలో కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ ఎదురుగా సిసి రోడ్డును, రాయకుదురు గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో సైన్స్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి చదువులను చదువుకోవాలన్నారు. గ్రామస్థులు, గ్రామ పెద్దలు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ భవన్‌లో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

**- విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందిద్దాం భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజనీర్స్ డే వేడుకలను విద్యుత్ భవన్‌లో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు**
**- విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందిద్దాం**






నెల్లూరు, సెప్టెంబర్ 15, జన సముద్రం జిల్లా ప్రతినిధి

భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజనీర్స్ డే వేడుకలను మంగళవారం విద్యుత్ భవన్‌లోని ఎస్ సి ఎ డి ఎ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. సుధాకర్ మాట్లాడుతూ, విశ్వేశ్వరయ్య కేవలం గొప్ప ఇంజనీర్ మాత్రమే కాకుండా క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావం, సాంకేతిక నైపుణ్యం, దేశసేవకు ప్రతీకగా నిలిచారని అన్నారు.
విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఇంజనీర్లకు సేఫ్టీకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత ఉందని, ప్రతి ఉద్యోగి, ఫీల్డ్ సిబ్బంది సురక్షితంగా ఇంటికి చేరేలా చూడటం ఇంజనీర్ల ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. నాణ్యత, సమయపాలన, సాంకేతిక ప్రమాణాలు, పారదర్శకత, నిజాయితీతో విధులు నిర్వహించాలని సూచించారు.
వినియోగదారుల సమస్యలను తమ సమస్యలుగా భావించి వేగంగా స్పందించాలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. విద్యుత్ రంగంలో వేగంగా అభివృద్ధి వంటి ఆధునిక సాంకేతికతలను ఇంజనీర్లు నిరంతరం నేర్చుకోవాలని సూచించారు.
పదవి మనకు అధికారాన్ని ఇస్తుంది కానీ మన ప్రవర్తనే మనకు గౌరవాన్ని తెస్తుందనీ అని పేర్కొంటూ,సిబ్బందితో సమన్వయంతో పనిచేయడం, వారి సమస్యలను అర్థం చేసుకోవడం మంచి నాయకత్వ లక్షణమని అన్నారు.
ఈ సందర్భంగా ఇంజనీర్లందరూ భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ, నాణ్యతలో రాజీపడకుండా, నిజాయితీతో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అల్తాఫ్, శ్రీధర్,పరందామయ్య,లక్ష్మీనారాయణ, భానునాయక్, లక్ష్మీ ప్రసన్న, జేఏసీ రాష్ట్ర నాయకులు కె.వి. శేషారెడ్డి, ఇంజనీర్స్ అసోసియేషన్ బ్రాంచ్ సెక్రటరీ రవిచంద్ర, ఏ ఈ అసోసియేషన్ ప్రతినిధి నరసింహారావు, అలాగే డి ఈ లు, ఏ ఏ ఈలు, ఏఈ లు మరియు ఇతర ఇంజనీర్లు పాల్గొన్నారు.
విద్యుత్ భవన్‌లోని ఎస్ సి ఎ డి ఎ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. సుధాకర్ మాట్లాడుతూ, విశ్వేశ్వరయ్య కేవలం గొప్ప ఇంజనీర్ మాత్రమే కాకుండా క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావం, సాంకేతిక నైపుణ్యం, దేశసేవకు ప్రతీకగా నిలిచారని అన్నారు.
విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఇంజనీర్లకు సేఫ్టీకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత ఉందని, ప్రతి ఉద్యోగి, ఫీల్డ్ సిబ్బంది సురక్షితంగా ఇంటికి చేరేలా చూడటం ఇంజనీర్ల ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. నాణ్యత, సమయపాలన, సాంకేతిక ప్రమాణాలు, పారదర్శకత, నిజాయితీతో విధులు నిర్వహించాలని సూచించారు.
వినియోగదారుల సమస్యలను తమ సమస్యలుగా భావించి వేగంగా స్ ఇంపార్టెంట్ ఎవరుకంట్రోల్ కు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. విద్యుత్ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆటోమోటివ్ డిజిటల్ సిస్టమ్స్ స్మార్ట్ గ్రిడ్ వంటి ఆధునిక సాంకేతికతలను ఇంజనీర్లు నిరంతరం నేర్చుకోవాలని సూచించారు.
పదవి మనకు అధికారాన్ని ఇస్తుందకానీ మన ప్రవర్తనే మనకు గౌరవాన్ని తెస్తుందనీ అని పేర్కొంటూ, సిబ్బందితో సమన్వయంతో పనిచేయడం, వారి సమస్యలను అర్థం చేసుకోవడం మంచి నాయకత్వ లక్షణమని అన్నారు.
ఈ సందర్భంగా ఇంజనీర్లందరూ భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ, నాణ్యతలో రాజీపడకుండా, నిజాయితీతో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అల్తాఫ్, శ్రీధర్, పరందామయ్య, లక్ష్మీనారాయణ, భానునాయక్, లక్ష్మీ ప్రసన్న, జేఏసీ రాష్ట్ర నాయకులు కె.వి. శేషారెడ్డి, ఇంజనీర్స్ అసోసియేషన్ బ్రాంచ్ సెక్రటరీ రవిచంద్ర, ఏ ఈ అసోసియేషన్ ప్రతినిధి నరసింహారావు, అలాగే డి ఈ ఈ,లు, ఏ ఏ ఈ లు, ఏ ఈలు మరియు ఇతర ఇంజనీర్లు పాల్గొన్నారు.

# వి ఎస్ యూ లో ఘనంగా జాతీయ ఇంజనీరింగ్ దినోత్సవం

నెల్లూరు, సెప్టెంబర్ 15, జనసముద్రం జిల్లా ప్రతినిధి



విక్రమ సింహపురి యూనివర్సిటీ ప్రాంగణంలోని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో జాతీయ ఇంజనీరింగ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య కె. సునీత అతిథిగా హాజరయ్యారు. ప్రముఖ వీఆర్ కన్స్ట్రక్షన్స్ ప్రతినిధి సిహెచ్. శ్రీనివాస కుమార్‌తో కలిసి భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పులమాలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు .
అనశీతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆచార్య కె. సునీత మాట్లాడుతూ, ఇంజనీరింగ్ విద్యార్థులు, అధ్యాపకులు, ఇంజనీరింగ్ రంగానికి చెందిన ప్రతి ఒక్కరికీ జాతీయ ఇంజనీరింగ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. మౌలిక వసతుల కల్పన, సాంకేతిక అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి వంటి అనేక రంగాల్లో ఇంజనీర్లు అందిస్తున్న సేవలు దేశ పురోగతికి బలమైన పునాదిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని జాతీయ ఇంజనీరింగ్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. విశ్వేశ్వరయ్య క్రమశిక్షణ, అంకితభావం, సాంకేతిక నైపుణ్యం, దూరదృష్టి నేటి తరానికి
స్ఫూర్తిదాయకమని అన్నారు.
ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్నిఅందిపుచ్చుకోవడంతో పాటు పరిశోధన, ఆవిష్కరణలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.
వీఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత సిహెచ్. శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ, ఇంజనీరింగ్ రంగం దేశ ప్రగతికి వెన్నెముక వంటిదని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజ శ్రేయస్సు, దేశ అభివృద్ధికి వినియోగించడంలో ఇంజనీర్ల బాధ్యత ఎంతో గొప్పదని పేర్కొన్నారు. విద్యార్థులు నూతన ఆలోచనలు, సృజనాత్మకత, పరిశోధనా దృక్పథంతో తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని క్రమశిక్షణ, నిబద్ధతతో వృత్తి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.
ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ ఆచార్య సి.హెచ్. విజయ మాట్లాడుతూ, ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వేగంగా మారుతున్న సాంకేతిక ప్రపంచానికి అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ జ్ఞానం, నైపుణ్యాలను సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణల కోసం వినియోగించాలని కోరారు.
జాతీయ ఇంజనీరింగ్ దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, ఎలక్యూషన్, పోస్టర్ ప్రజెంటేషన్, క్విజ్ తదితర పోటీలు నిర్వహించారు. ఆయా పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకుఅతిథులచేతులమీదుగా బహుమతులను ప్రదానం చేశారు.
అదేవిధంగా విశ్వవిద్యాలయంలో ఇంజనీర్‌గా సేవలందిస్తున్న వినోద్ కి అతిథులు, అధ్యాపకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.
విశ్వవిద్యాలయానికి ఆయన అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా అభినందించారు.
ఈ సందర్భంగా విద్యార్థులకు ఇంజనీరింగ్ రంగంలో నూతన అవకాశాలు, సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులపై అవగాహన కల్పించారు.
కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ బి. సుప్రజ, డాక్టర్ పి.చక్రధర్, డాక్టర్ జే.సుజన,పి.పూజిత, షేక్. నజ్మసుల్తాన,పి. అజయ్ కుమార్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# నో బ్యాగ్ డేలో వినియోగదారుల అవగాహన కార్యక్రమాలు

- ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో తప్పనిసరిగా అమలు చేయాలి.
- మురికిపూడి ప్రసాద్ సిఆర్పిఎఫ్ఐ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ



జన సముద్రం న్యూస్ ,
పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 15

చిలకలూరిపేట, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించే "నో బ్యాగ్ డే" సందర్భంగా

వినియోగదారుల క్లబ్‌ల ద్వారా ప్రతి నెలా వినియోగదారుల రక్షణ, హక్కులు, బాధ్యతలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆదేశాలు జారీ చేసిందని సీఆర్ఫీఎఫ్ఐ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మురికిపూడి ప్రసాద్ తెలిపారు.

ఈ మేరకు పౌర సరఫరాల కమిషనర్ కె.కన్నబాబు ఐఏఎస్ సెప్టెంబర్ 11న అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్లు, జిల్లా పౌర సరఫరాల అధికారులు, జిల్లా విద్యాశాఖాధికారులకు సూచనలు జారీ చేసినట్లు ఆయన వివరించారు. గతంలో జూలై 30న జారీ చేసిన ఆదేశాల ప్రకారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వినియోగదారుల క్లబ్‌ల ద్వారా నెలవారీ కార్యక్రమాల క్యాలెండర్‌ను సమర్ధవంతంగా అమలు చేయాలని స్పష్టం చేసినట్లు తెలిపారు.

విద్యార్థులకు వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, వినియోగదారుల రక్షణ చట్టాలు, మోసాలు, నాణ్యత ప్రమాణాలు తదితర అంశాలపై అవగాహన కల్పించడమే కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని ప్రసాద్ పేర్కొన్నారు. ఇందుకోసం ఉపాధ్యాయ మార్గదర్శకులు, పాఠశాల స్థాయి సమన్వయకర్తలకు జిల్లా విద్యాశాఖాధికారులు, గుర్తింపు పొందిన మాస్టర్ ట్రైనర్ల సమన్వయంతో శిక్షణ ఇవ్వాలని ఆదేశాల్లో పేర్కొన్నట్లు తెలిపారు.

జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వినియోగదారుల క్లబ్‌ల ద్వారా నెలవారీ

వినియోగదారులరక్షణ కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలని, పాఠశాలలతో పాటు కళాశాలలు, గ్రామ, వార్డు సచివాలయాలు, స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంస్థల సమావేశాలు, కమ్యూనిటీ హాళ్లు, మార్కెట్లు, ప్రదర్శనలు, జాతరలు తదితర ప్రాంతాల్లోనూ వినియోగదారుల స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించినట్లు చెప్పారు.

నిర్వహించిన ప్రతి కార్యక్రమాన్ని జిల్లా పౌర సరఫరాల అధికారి లాగిన్ ద్వారా 'అవగాహన' ప్లాట్‌ఫారమ్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని, ప్రతి నెలా కార్యక్రమాల ప్రగతి నివేదికను కమిషనర్ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, సమన్వయకర్తల సంఖ్య, కార్యక్రమాలు నిర్వహించిన పాఠశాలల వివరాలు, అవగాహన కార్యక్రమాలు, లబ్ధి పొందిన విద్యార్థులు, ప్రజల సంఖ్యతో పాటు ఫొటోలు, ఇతర ఆధారాలను నివేదికలో పొందుపరచాలని సూచించినట్లు వివరించారు.

**రూ.25 వేల నిధులు**

ప్రతి జిల్లాకు మంజూరు చేసిన రూ.25 వేల నిధులను శిక్షణ కార్యక్రమాలు, ఐఈసీ మెటీరియల్ తయారీ, అవగాహన ప్రచారాలు, ఇతర సంబంధిత కార్యక్రమాల కోసం మాత్రమే వినియోగించాలని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు ప్రసాద్ తెలిపారు. కార్యక్రమాలు పూర్తయిన అనంతరం వినియోగ ధ్రువీకరణ పత్రం, ఖర్చుల వివరాలు, బిల్లులు, వోచర్లు, కార్యక్రమ నివేదికలను సమర్పించాల్సి ఉంటుందన్నారు.

అన్ని జాయింట్ కలెక్టర్లు, జిల్లా పౌర సరఫరాల అధికారులు వ్యక్తిగతంగా కార్యక్రమాల పురోగతిని పర్యవేక్షించి, జిల్లా విద్యాశాఖాధికారులు,

వినియోగదారుల స్వచ్ఛంద సంస్థలు, మాస్టర్ ట్రైనర్ల సమన్వయంతో అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వంద శాతం కార్యక్రమాలు అమలయ్యేలా చూడాలని కమిషనర్ ఆదేశించినట్లు మురికిపూడి ప్రసాద్ తెలిపారు. కార్యక్రమాల అమలులో ఎలాంటి ఆలస్యం,లోపాలనుప్రభుత్వంతీవ్రంగాపరిగణిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# మాచర్లలో భక్తి సందడి మండపాలు దగ్గర యాగంటి పూజా కార్యక్రమాలు



జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 15.

వినాయకుడి ఆశీస్సులతో మాచర్ల ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని

కుటుంబ సమేతంగా విఘ్నేశ్వర స్వామివారికి మాచర్ల పట్టణ మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్, పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లిఖార్జునరావు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

మాచర్ల పట్టణంలోని పలు వార్డుల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్న వేళ ఆయన కుటుంబ సమేతంగా పలు వినాయక మండపాలను సందర్శించి విఘ్నేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. అనంతరం మాచర్ల నియోజకవర్గ ప్రజలందరికీ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలే కాకుండా.. ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకొచ్చే ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. మాచర్లలో భక్తి, సోదరభావం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. మండపాల వద్ద స్థానికులతో, యువతతో, ఉత్సవ కమిటీ సభ్యులతో ఆత్మీయంగా మమేకమైన యాగంటి మల్లికార్జున రావుకు నిర్వాహకులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. మాచర్ల ప్రజలతో మమేకమవుతూ.. ప్రజా కార్యక్రమాల్లో ముందుండే నాయకుడిగా యాగంటి మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో శివ, యాగంటి ప్రతాప్, మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు, అల్లం వెంకటేశ్వర్ రెడ్డి, చెన్న, బొట్టు కోటేశ్వరరావు, కృష్ణ, స్వామి, కొండలు, వెంకటేష్, శివ, శ్రీను,తదితరులతో పాటు స్వామివారి కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమలలో ఘనంగా 12వ వార్షికోత్సవ గణపతి ఉత్సవాలు

- విశేషంగా ఆకట్టుకున్న బాలికల భరతనాట్య ప్రదర్శన.
- రేపు భారీ అన్నదానం.



ఆర్చ్ గేట్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు



స్వామి వారి ముందు భరతనాట్యం చేస్తున్న ద్వారకాతిరుమల చిన్నారులు

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
సెప్టెంబర్ 15 ద్వారకాతిరుమల

ద్వారకాతిరుమల ఆర్చ్ గేటు వద్ద ఆర్చ్ గేటు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గణపతి ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఘనంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా స్వామివారి మండపంలో చిన్నారి బాలికలు ప్రదర్శించిన భరతనాట్యం ఎంతగానో అలరించింది. శాస్త్రీయ నృత్యరీతులతో బాలికలు చేసిన ఈ ప్రదర్శన భక్తులను మంత్రముగ్ధులను చేసింది. చిన్నారులు ఎంతో హావభావాలతో, చక్కటి ప్రతిభ కనబరిచి నాట్యం చేయడం పట్ల అక్కడున్న భక్తులు హర్షం వ్యక్తం చేశారు. వేడుకలకు విచ్చేసిన భక్తులతో ఆర్చ్ గేటు ప్రాంతం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతోంది.

భారీ అన్న సమారాధన ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజైన గురువారం నాడు ఘనంగా భారీ అన్న సమారాధనను ఏర్పాటు చేసినట్లు ఆర్చ్ గేట్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామ ప్రజలు మరియు భక్తులందరూ ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో విచ్చేసి, స్వామివారి తీర్థప్రసాదంగా స్వీకరించి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# చెక్‌డ్యాం పనులు చేయకుండానే బిల్లులా? ఇంజినీరింగ్ అధికారిపై ఎంపీడీఓకు రైతుల ఫిర్యాదు



జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 15

అల్లూరి జిల్లా కొయ్యూరు మండల కేంద్రంలోని శివాలయం సమీపంలో ఉన్న చెక్‌డ్యాం మరమ్మతు పనులు చేపట్టకుండానే పనులు పూర్తయినట్లు బిల్లులు మంజూరు చేశారంటూ రైతులు ఆరోపించారు. ఈ మేరకు సంబంధిత ఇంజినీరింగ్ అధికారిపై ఎంపీడీఓ ప్రసాద్‌రావుకు రైతులు ఫిర్యాదు చేశారు.రైతుల వివరాల ప్రకారం.. చెక్‌డ్యాం కుడి, ఎడమ కాలువలకు మరమ్మతు పనులు చేపట్టేందుకు సుమారు రూ.16 లక్షలు నిధులు మంజూరైనట్లు తెలుస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో పనులు జరగలేదని రైతులు ఆరోపిస్తున్నారు. కనీసం సిమెంట్ బస్తాలు, తట్ట మట్టి పనులు కూడా చేపట్టకుండా పనులు చేసినట్లు బిల్లులు మార్చుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.చెక్‌డ్యాం మరమ్మతులు సక్రమంగా చేపట్టకపోవడంతో వర్షాల సమయంలో నిల్వ కావాల్సిన నీటిలో అధిక భాగం ప్రధాన కాలువలోకి వెళ్లిపోతోందని రైతులు పేర్కొన్నారు. దీనివల్ల సాగునీటి వినియోగానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు.చెక్‌డ్యాం పనులకు మంజూరైన నిధులు, చేపట్టిన పనులు, చెల్లించిన బిల్లులపై అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని రైతులు కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రసాద్‌రావు, ఆదివాసీ జేఏసీ అధ్యక్షులు ఎస్. అశోక్‌లాల్, వైసీపీ నాయకులు నర్సి కృష్ణ, మండల బీజేపీ మోర్చా అధ్యక్షులు గాలి దేవుడు, కించె చిన్నయ్యపడాల్, నీటి సంఘం చైర్మన్ కించె రాజుపడాల్, మొట్టడం అబ్బాయిదొర, దిబ్బ రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల పట్టణం లో ఘనంగా డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 166వ జయంతి ఉత్సవాలు



జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 15;

స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మాచర్ల స్వామి వివేకానంద సేవాశ్రమంలో మార్నింగ్ యోగా టీం ఆధ్వర్యంలోప్రఖ్యాత ఇంజనీర్, త్యాగశీలి ,దేశభక్తుడు , స్వాతంత్ర సమరయోధుడు, నిజాయితీకి మారుపేరైన డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 166వ జయంతి ఉత్సవాలు ఘనంగా

నిర్వహించినట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ ,పల్నాడు జిల్లా దిశా కమిటీ మెంబర్ మరియు మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ముందుగా డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి మెట్టు గోవింద రెడ్డి మరియు యోగా టీం సభ్యులందరూ కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య పుట్టినరోజు ను అంతర్జాతీయ ఇంజనీర్స్ డే గా జరుపుకోవడం ఇంజనీర్లందరికీ ఒక గర్వకారణం అని తెలిపారు. అంతేకాకుండా నిరుపేద కుటుంబంలో పుట్టి ప్రతిరోజు కొన్ని కిలోమీటర్లు నడిచిపోయి, బాగా డబ్బున్న వాళ్ళ పిల్లలకు ట్యూషన్ చెప్పి ఆ వచ్చిన డబ్బుతో విద్యాభ్యాసం పూర్తి చేసిన మహానుభావుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని గోవిందరెడ్డి తెలిపారు. అంతేకాకుండా ఎన్నో నదులకు తన నైపుణ్యంతో ఆనకట్టలు నిర్మించి, నిజాయితీగా తన పాత్రను పోషించారు. తాను ప్రభుత్వ ఇంజనీరింగ్ చేస్తున్నప్పుడు కూడా నిజాయితీగా ఉంటూ ప్రభుత్వ పరంగా చేపట్టిన అన్ని కార్యక్రమాలలో తమ నిజాయితీని నిరూపించుకున్న వ్యక్తి విశ్వేశ్వరయ్య గారని తెలిపారు. నిజంగా ప్రతి ప్రభుత్వ ఆఫీసుల్లో తప్పనిసరిగా డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటం ఉండాలని అనేకమంది మేధావులు ఎప్పుడు కోరుతూ ఉంటారనీ తెలిపారు. ముఖ్యంగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, ముఖ్యంగా ఇంజనీర్లు అందరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడిచినప్పుడే ఆయన ఆత్మకు శాంతి చేకూర్తుందని, ఆయన కలలుగన్న నవభారత నిర్మాణం జరుగుతుందని ఈ సందర్భంగా గోవిందరెడ్డి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అందుగులచంద్రయ్య, ముత్యాల పాపిరెడ్డి,పి.హరిబాబు, ఉప్పుతోళ్ల వెంకటనారాయణ ,ఆర్టీసీఎంప్లాయ్‌రాయప్ప,రాజారావు, శ్రీనివాసరావు, ఇందిరమ్మ ,సుందరమ్మ, స్వరాజ్యం మరియు మార్నింగ్ యోగా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చోద్యంబాలారం రహదారి దుస్థితి ఏకలవ్య విద్యార్థుల తల్లిదండ్రులకు తప్పని తిప్పలు



జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్, తేది సెప్టెంబర్ 15

అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలోని చోద్యం నుంచి బాలారం వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా పాడైపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి పొడవునా గుంతలు ఏర్పడి, పలుచోట్ల రహదారి ఛిద్రమై ప్రమాదకరంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా బాలారంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను చూసేందుకు వచ్చే తల్లిదండ్రులు ఈ రహదారి దుస్థితితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలకు రాకపోకలు సాగించే విద్యార్థులు, తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది కూడా రహదారి సమస్యను ఎదుర్కొంటున్నారు.బాలారం ఏకలవ్య పాఠశాలను దృష్టిలో ఉంచుకుని అయినా చోద్యంబాలారం రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టి పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ రహదారిపై ఆధారపడే పరిసర గ్రామాల ప్రజలకు కూడా రాకపోకలు నరకప్రాయంగా మారాయని పేర్కొంటున్నారు.వర్షాలు కురిసిన సమయంలో గుంతల్లో నీరు నిలిచిపోవడంతో రహదారి పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారుతోందని, అత్యవసర సమయంలో అంబులెన్స్‌లు, ఇతర వాహనాల రాకపోకలకు కూడా ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉందని స్థానికులు చెబుతున్నారు.

అధికారులు స్పందించి చోద్యంబాలారం రహదారిని పరిశీలించి, నాణ్యమైన శాశ్వత మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సీపిఐ, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో డీపిఆర్ఓ కి వినతి పత్రం



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 15;
పల్నాడు జిల్లా, నర్సరావుపేట,

స్వయం సహాయక గ్రూపులను న్యూట్రిషన్ పథకంలో భాగ్యస్వామ్యం చేయాలని సుప్రీంకోర్టు చెప్పిన పట్టించుకోని అధికారులు, పోషణ 2.0 గైడెన్స్ ను అమలు చేయకపోవడంతో పాటు, బాల సంజీవని టెండర్లలో గోల్ మాల్, నిబంధనలు తుంగలో తొక్కుతూ 5 మంది పెద్దలకు కాంట్రాక్ట్ ఇవ్వడంపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఐ, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు బాల సంజీవిని మరియు బాల సంజీవనని గిరిజన పథకాన్ని అమలు చేస్తుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 26 జిల్లాలను నాలుగు యూనిట్లుగా విభజించి టెండర్లు పిలిచారు. తయారు చేసే వాడిని తొలగించి, తయారి యూనిట్ లేనివారికి కాంట్రాక్ట్ ఇచ్చారు. 5583 పాయింట్ల నిబంధనతో చిన్నోడిని తప్పించి 12,000 వేల పాయింట్లు చూపిన పెద్దోడికి కథ పెట్టారు. గత ఐదు సంవత్సరాలుగా యదేచ్ఛగా అక్రమాలు జరుగుతున్నప్పటికీ పాలకులు చోద్యం చూస్తు ఉండిపోవటం విచారకరం. అనేక జిల్లాలలో వీటిపై ఫిర్యాదులు ఉన్న పట్టించుకునే నాథుడే లేడు. ఒక శాఖలో అందిన కాడికి దోచేస్తున్న ఒక ఉన్నత అధికారి బినామీ ముఠా, ఇక్కడ మరో ఉన్నతాధికారి కలిసి పిల్లల ఎదుగుదలకు దోహదపడే నోటికాడి కూడును లాగేస్తున్నారు. టెండర్ నిబంధనలను ఒకసారి పెట్టిన తర్వాత ప్రభుత్వం కూడా దాన్ని గట్టిగా అమలు చేయాలి. కేంద్రీయ బండార్, ఎన్సిసిఎఫ్ కాంట్రాక్టలను రద్దు చేయాలి. జోన్ విధానం రద్దుచేసి జిల్లాల వారీగా పిలవాలి. తద్వారా స్థానికంగా ఉపాధి పెరుగుతుంది. ఇతర రాష్ట్రాల మాదిరిగా స్వయం సహాయక గ్రూపులకు ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వాలి. అందరికీ సమాన అవకాశాలు ఇచ్చేలా టెండర్ ప్రక్రియ చేపట్టాలి. రేట్లు పెరిగితే వాటికి సరైన ఆధారాలు చూపించాలి. మన యూనిట్లకు ఎందుకు వర్క్ ఆర్డర్లు ఇవ్వలేదో చెప్పి స్థానిక చిన్న తరహాస సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పూర్తిస్థాయి సమగ్ర విచారణ జరిపించేందుకు తగు తక్షణ చర్యలు చేపట్టవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు, సిపిఐ నాయకులు నాగేశ్వరరావు, రోడ్డ అంజిరెడ్డి, రాజు, సూర్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

# పలు వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే నాయకర్





నరసాపురం సెప్టెంబర్ 15 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

"ఇంటింటికి మీ నాయకర్" కార్యక్రమంలో భాగంగా నరసాపురం పట్టణం 27, 25, 26 వ వార్డుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పర్యటించి, ఆయా వార్డుల్లోని ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా 25వ వార్డులోని కంబాల వారి వీధిలో కల్వర్టు లేక డ్రైనేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే నాయకర్, కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసి, పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram